వైద్యరత్న సింధూరము
(రజిష్టరు)
స్త్రీలకిస్టీరియా, కుసుమ వ్యాధులను హరించును.
తూము రు. 4-0-0.
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్ఆఫీసు:- ఏలూరు.

ఆంధ్రపత్రిక.

అతిమూత్రవ్యాధికి
బేషలాయు ఔషధము
గ్యారంటిగా పనిచేయుదగిన 10 రోజులమందు రూ. 15-8-0.
స్పెషల్ కషాయపు పౌడర్ రూ. 5/-
ఇరవై వ్యాధులకు పేరులోనుచ్చి మందులవెంట.
ఎం. ఆర్. జయలక్ష్మి,
11-B, Police Commissioner's Office Road, Madras.

316339

The Andhra Patrika, Madras. | Regd No 1118 | Vol 32 | WEDNESDAY 19th September, 1945. | No 142 | వెల ఒకఅణా | Founder : K. Nageswara Rao.

మద్రాసులో 17, 18 తేదీలలో జరిగిన అం. రా. కాం. సంఘ కార్యవర్గ సమావేశానికి హాజరైన సభ్యులు

"కమ్యూనిస్టులను కాంగ్రెసు నాల్గణా చందాదారులుగాగూడా ఉండనివ్వరాదు"

అ. భా. కాం. సంఘానికి ఆంధ్ర రాష్ట్ర కార్యవర్గ సిఫార్సు

ఆలీపురం ఖైదీలను వదలాలి : శిక్షపడినవారి అనర్హతల తొలగించాలి

ఉత్తరవిశాఖ కరువు, ఒరిస్సా ఆంధ్రుల ఇక్కట్టులు, హిందీప్రచారసభ అభినందన తీర్మానాలు

1942 లో కాంగ్రెసు ప్రజాయుద్ధం కాదంటూంటే ఇది ప్రజాయుద్ధమని విరుద్ధంగా ప్రచారంచేసి, 1942 నుంచి కమ్యూనిస్టులు చేసిన దుండగాలనుచూసి కాంగ్రెసులో నాల్గణాల చందాదారులుగాగూడా వారిని చేరనివ్వరాదనీ, ఆలీపురం ఖైదీలందర్ని విడుదలచెయ్యాలనీ, ఆలీపురం జైలులపై జరిగిన లాఠీఛార్జి, కొరడాదెబ్బల అమలునుగూర్చి విచారించుట కొక ఉపసంఘాన్ని నియమిస్తూనూ ఏడాదిపైగా శిక్షపడినవారు ఎన్నికలకు నిలవకుండాఉండే అనర్హతలను తొలగించవలెననీ నిన్నసాయంత్రం త్యాగరాయనగరం కామధేనుభవనంలో ఆం. రా. కాం. సంఘ అధ్యక్షులు శ్రీ ప్రకాశం పంతులుగారి అధ్యక్షతను ఆం. రా. కాం. కార్యవర్గంవారు సమావేశమై తీర్మానించారు.

ఆగస్టువీరులకు జోహారులు చేస్తూనూ ప్రజలను అభినందిస్తూనూ, ఉత్తరవిశాఖ కరువు నివారణకు ప్రభుత్వమూ ప్రజలూ తోడ్పడవలెననీ, ఒరిస్సాఆంధ్రుల విద్యా అసౌకర్యాలు తొలగించవలెననీ తీర్మానించారు. శరత్ బోసును అభినందిస్తూనూ ఇండియన్ నేషనల్ ఆర్మీ వారిపై ఎట్టిచర్య తీసుకోవద్దనీ, కాంగ్రెసు సోషలిస్టుపార్టీ, ఫార్వర్డ్బ్లాకువారిపై నిషేధాల తొలగించమని కోరుచునూ తీర్మానించారు. 14 గురు సభ్యులు హాజరయ్యారు.

కమ్యూనిస్టుల బహిష్కారం

కమ్యూనిస్టులు 1942 ఆగస్టు తీర్మానమునకు వ్యతిరేక ప్రచారము చేయుట చేతను కాంగ్రెసు ఇది ప్రజాయుద్ధము కాదని చెప్పుచున్నప్పుడు, కాంగ్రెసు వారిని ప్రభుత్వము జెయిళ్లకు పంపియున్నప్పుడు ఇది ప్రజాయుద్ధమే నని కమ్యూనిస్టులు తీవ్రమైన ప్రచారము చేసి కాంగ్రెసు మూల సిద్ధాంతిమునే నశింపుజేయుటకు పని చేయుచున్నారు. కనుకను, వీరు వేరే పార్టీగా ఉండి వారి కార్యక్రమమును చేసుకొనవలసినదే గాని, కాంగ్రెసులో నాల్గణాల మెంబర్లుగా నుండుటకు గూడా అర్హులు కారని ఈ కమిటీ బాగు అభిప్రాయ పడుచున్నారు. వారి గుండగములను గురించి ఇదివరకే ప్రభుని నివేదిక పంపియున్నామనీ, కమ్యూనిస్టులు 4 అణాల సభ్యులు గూడా గాపుండా ఉండేట్లు కాంగ్రెసు సంబంధములను సవరించవలెనని ఈ కమిటీవారు అ. భా. కాం. సంఘమువారికి సిఫార్సు చేయుచున్నారు.

ఖైదీలను వదలాలి

1942 ఆగస్టు తీర్మానానికి తరువాత జరిగిన సంఘటన సందర్భంలో శిక్షించబడి కఠినశిక్షను అనుభవిస్తూ, ఆలీపూరు జైలులోఉన్న రాజకీయఖైదీల నందరిని విడుదలచేయుట అవసరమై యున్నది.

కొంతమంది స్పెషల్కోర్టులవల్ల శిక్షించబడి దీర్ఘకాలశిక్షలు అనుభవించు చున్న

2 పేజీ చూడుడు

అస్సాంనుంచి రెండు జిల్లాలమార్పు

సాదుల్లా కుతంత్రాలు

('ఆంధ్రపత్రిక' విలేఖరి)

పూనా, సెప్టెంబర్ 16: అస్సాం రాష్ట్రంలో సాదుల్లా ప్రభుత్వం పన్నిన కుతంత్రాలను, కాంగ్రెసు వర్కింగ్ కమిటీ జాగ్రతగా పరిశీలించి, గర్హించింది. ముస్లిమేతర రాష్ట్రమైన అస్సాంను ముస్లిం రాష్ట్రంగా మార్చడానికి సాదుల్లాప్రభుత్వం పన్నుగడ వేసింది. ప్రాచ్య పాకిస్తాన్ లో అస్సాంను ఒక భాగంగా చేయాలని ఆమంత్రివర్గపు ఆలోచన.

సిల్చార్, కాబార్ అనే 2 జిల్లాలలో ఒక దానిలో ముస్లిములు అధిక సంఖ్యాకులు, మరొక దానిలో బెంగాలీలు అధిక సంఖ్యాకులు. ఈరెంటినీ తిరిగి బెంగాలులో కలపడానికి కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నిర్ణయించింది. అస్సాం రాష్ట్రం ఏర్పడే వరకూ 2 జిల్లాలు, బెంగాలులోనే వుండేవి. ముస్లింలీగు వర్గాలు ఇందుకు ప్రతిఘటించడం సహజమే.

కొంతకాలంపాటు కమ్యూనిస్టులపై కాంగ్రెస్ నిషేధాజ్ఞ అమలు?

కార్యవర్గాలలో స్థానం వుండకూడదని ఉపసంఘం నిర్ణయించవచ్చు

('ఆంధ్రపత్రిక' విలేఖరి)

పూనా, సెప్టెంబరు 17: కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఏర్పాటు చేసిన ఉపసంఘాలు తమ కార్యక్రమాన్ని పూర్తి చేయడానికి చర్చలు జరుపుతున్నవి. కమ్యూనిస్టులకు కాంగ్రెస్తో ఏవిధమైన సంబంధం వుండాలని ఒక ఉపసంఘం ఆలోచిస్తున్నది. కాంగ్రెస్ కార్యవర్గ సంఘాలలో కమ్యూనిస్టులకు కొంతకాలం పాటు ఎట్టి సంబంధమూ వుండరాదని ఈ ఉపసంఘం నిర్ణయించవచ్చు. కాంగ్రెస్ కార్యవర్గాలలో కమ్యూనిస్టులు ఎంతకాలం పనిచేయకూడదో కూడా స్పష్టపరుస్తుంది. గత మూడు క్లిష్ట సంవత్సరాలలోనూ కమ్యూనిస్టులు కాంగ్రెస్ విధానానికి ప్రతికూలంగా పనిచేశారని కాంగ్రెస్ పెద్దలు నిర్ణయానికి వచ్చినట్లు కనిపిస్తుంది. కాంగ్రెస్ ప్రతికూలంగా తీర్పు చెప్పినప్పటికీ, ప్రస్తుత పరిస్థితులలో తలఒగ్గి ఆ తీర్పుకు కట్టుబడి వుండాలని కమ్యూనిస్టు పార్టీకి దాని మిత్రులు సలహా ఇస్తున్నారు. కమ్యూనిస్టు పార్టీ మాస్కో ప్రభుత్వ విధానాన్ని బట్టి నడుచుకుంటుంది. కాబట్టి, మాస్కో జెఖరితోపాటు మన కమ్యూనిస్టుల జెఖరి కూడా మారుతుండడం సహజం. ఇప్పటి వరకు మిగతా మిత్రరాజ్యాలతో కలసి వున్న రష్యా ఇకవిరోధ కూడా వాటితో భాయీ అంటే భాయీ, అని వ్యవహరిస్తుం దనుకోడానికి వీల్లేదు. రష్యాప్రభుత్వ జెఖరి త్వరలో బ్రిటన్కు ప్రతికూలంగా మారిపోవచ్చు. అప్పుడు కమ్యూనిస్టులుకూడా యుద్ధసమయ దృక్పథాన్ని మార్చుకొని కాంగ్రెస్ వారి వాదికి గానే జాతీయవాదులు అయితీరుతారు.

పార్లమెంటరీ ఉపసంఘం

పార్లమెంటరీ ఉపసంఘ నియామకం గురువారాత్రి జరిగింది. శాసనోల్లంఘనోద్యమ

2-వ పేజీ చూడుడు.

ఎన్నికలలో లీగును ప్రతిఘటింప జాతీయ ముస్లింల నిర్ణయం

ఢిల్లీసమావేశ తీర్మాన వివరాలు

'ప్రతీపశక్తుల ప్రయత్నం విఫలంకాక తప్పదు'

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 నేడిక్కడ జరిగిన వివిధ జాతీయ ముస్లిం వర్గాల యొక్కయు సమావేశంలో కేంద్రరాష్ట్ర శాసనసభలకు రానున్న ఎన్నికలలో జాతీయ ముస్లింలు పోటీచేయ నిశ్చయించినారు. మౌలానా హుసేన్ అహ్మద్ మదానీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఆల్ ఇండియా ముస్లిం మజ్లీలు, ఆల్ ఇండియా మోమిన్ కాన్ఫరెన్సు, జమైతుల్ ఉలేమా ఖుదాయిఖిద్మత్గార్స్, బీహార్ ఇండిపెండెంట్ పార్టీ, కృషక్ ప్రజా పార్టీ యొక్క ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఒక సంయుక్త పార్లమెంటరీ బోర్డును స్థాపించే విషయమై జాతీయ ముస్లిం నాయకులు తీవ్రంగా ఆలోచిస్తున్నారు. ముస్లిం మజ్లీలయొక్క జమైతులో ఉలేమా, మోమిన్ కాన్ఫరెన్సు, ఖుదాయిఖిద్మత్గార్స్, కృషక్ ప్రజా పార్టీల యొక్కయు ప్రతినిధులు పార్లమెంటరీ బోర్డు సభ్యులుగా నియమింపబడవచ్చును. రెండు ఉద్దేశ్యాలతో వీరు ఎన్నికలలోపోటీచేస్తున్నారని తెలుస్తోంది.

(1) భారత స్వాతంత్ర్య సాధన.

(2) ముస్లిం లందరకు లీగు ఏకైక ప్రతినిధికాదు అని నిరూపించడము.

2 వ పేజీ చూడుడు

సయ్యద్ మహమ్మద్పై కాంగ్రెస్ చర్య?

రాజీనామా ఇచ్చింది మొన్న 10-వ తేదీనే!

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

పూనా, సెప్టెంబరు 16 కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యత్వానికి సయ్యద్ మహమ్మద్ మొన్న సెప్టెంబరు 10-వ తేదీన రాజీనామా దాఖలు చేసినట్లు ఇప్పుడు స్పష్టపడుతున్నది. 'క్విట్ ఇండియా' తీర్మానం విషయంలో ఏర్పడిన భేదాభిప్రాయం కారణంగా తాను వర్కింగ్ కమిటీ సభ్యత్వానికి 1942, ఆగస్టు 8-వ తేదీనే రాజీనామా ఇచ్చినట్లు అహమ్మద్ నగర్ దుర్గంనుంచి సయ్యద్ మహమ్మద్ జైప్రాయికి వ్రాసిన లేఖలో తెలియజేశాడు. ఆమాట అబద్ధమని ఇప్పుడు స్పష్టపడింది. ఆ ప్రకటన కారణంగానే ఆయనను కారాగారంనుంచి ప్రభుత్వం విడుదలచేసిన విషయం పాఠకులకు జ్ఞాపకంవుండవచ్చు.

కట్టుబాటుకు విరుద్ధంగా ప్రవర్తించాడు. కాబట్టి, కాంగ్రెస్ ఏదైనా శిక్షణచర్య తీసుకుంటుందా అనే ప్రశ్నవస్తున్నది. సయ్యద్ మహమ్మద్ ఇప్పటికి ఏ. ఐ. సి. సి. సభ్యుడే; కాంగ్రెస్ తరపున ఇష్టమైతే ఎన్నికలకు నిలువడానికి వీలున్నది. ఇందుకు కాంగ్రెస్ ఒప్పుకుంటుందా?

కాంగ్రెస్ కార్యవర్గం

మంగళవారం సమావేశం

పూనా, సెప్టెంబరు 18: కాంగ్రెస్ కార్యవర్గము నేడు ఉదయము 9-15 కు సమావేశము అయినది.

"ప్రభుత్వ నివేదికలన్నింటినీ వెంటనే ప్రచురించాలి"

పండిట్ జవహర్లాల్ హెచ్చరిక

నేషనల్ ప్లానింగ్ కమిటి తీర్మానాలు

బొంబై, సెప్టెంబరు 17: "కావలసిన లెక్కలూ డొక్కలు వివరాలు తెలియకుండానే ప్లానింగు చేయడం వీలుపడదు. అందుచేత ప్రభుత్వ మింతవరకు ప్రకటించని లెక్కలు నివేదికలు వెంటనే విడుదల చేయడమావశ్యకము" అని పత్రికా ప్రతినిధుల కిచ్చిన ఇంటర్వ్యూలో జవహర్ లాల్ నెహ్రూ ఉద్ఘాటించాడు.

"ప్లానింగు కమిటీ పని మొదలు పెట్టి నప్పట్నుంచీ కూడా, నమ్మదగిన లెక్కలేమీ అందుబాటులో లేకపోయినవి.

ఇప్పుడుకూడా ఈ అవరోధమే కమిటీపని నడ్డగిస్తోంది. అసలు ప్లానింగు కావశ్యకమైన లెక్కడొక్కలు ఎవరిదగ్గరరాలేవు; ముందు ముందు వీటిని తయారుచేయవలసియున్నది.

కాని సేకరించిన భోగట్టా కూడా ప్రజల అందుబాటులోలేదు; దేశశ్రేయోనికి భంగపాటు కలుగవచ్చుననే విషయంలో ప్రభుత్వము ఈ మధ్య యుద్ధసమయంలో నివేదికల నసలే ప్రకటించడం మానేసింది.

ఎవైనా నివేదికలు ప్రచురించి నప్పటికి వాటి ప్రతులు దొరకడం అసంభవంగా వుంది.

భారత ప్రభుత్వపు ప్లానింగుశాఖవారు తాము సేకరించిన వివరాలేవీకూడ ప్రజకు తెలియనీయకుండా తొక్కిపట్టిఉంచారు. దేశముయొక్క వాణిజ్య పరిశ్రమలకు సంబంధించిన అనేక నివేదికలు లెక్కలు ఈ విధంగానూహంగా ఉండుచున్నారు; 1942 లో గ్రాడీమిషన్ తయారుచేసిన నివేదిక దీనికొక ఉదాహరణ. యుద్ధసమయంలో గ్రాడీని వేదికను తొక్కిపట్టి ఉంచడానికి కారణాలేమి యుండినప్పటికిని యుద్ధము ముగిసినందున ఇకనైనా ప్రభుత్వమా నివేదికను విడుదల చేయవలసియున్నది. స్వతంత్రులైన ఎక్స్పర్టులు తయారుచేసిన నివేదికలను ప్రభుత్వము ప్రచురించక దాచి పెడితే, ఆ నివేదికలో ఎక్స్పర్టులు ప్రభుత్వమును విమర్శించి అయినా ఉండవచ్చును లేక భారతదేశ పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వాని కయిష్టమైన కొన్ని సిఫార్సులైనా చేసి ఉండవచ్చును అని ప్రజలు ఊహించక తప్పదు. ఏది ఏమైనప్పటికినీ, గ్రాడీ నివేదికనూ, ప్రభుత్వ వశంలో ఉన్న అన్ని ఇతర నివేదికలనూ ప్రభుత్వము వెంటనే ప్రకటించవలెను. నేషనల్ ప్లానింగ్ కమిటీ దృష్ట్యా ఇది చాలా అవసరం, అదీ కాకుండా ప్రజలు ప్లానింగులో అభిరుచి కలిగించి వారి సహకారం పొందడానికైనా ఇది ప్రచురణ కావలెను. అందుచేత ప్రభుత్వము తన దాపరికంలో ఉన్న అన్ని నివేదికలనూ లెక్కలనూ కూడా వెంటనే విడుదల చేయగలదని విశ్వసించుచున్నాను.

బొంబై, సెప్టెంబరు 17: నేను జరిగిన నేషనల్ ప్లానింగ్ను కమిటీవారి సమావేశంలో ప్లానింగు గూర్చిన అనేక విషయాలు చర్చింపబడినవి, ఫైర్యన్ అయిన జవహర్ లాల్ నెహ్రూ అధ్యక్షత వహించాడు. సమావేశంలో ఈ తీర్మానము కావింపబడెను. యుద్ధము వలను అన్యథాను దేశ పరిస్థితులు చాలా మారిపోయినందున, సంఘమువారు దేశముయొక్క ఆర్థిక లక్ష్యాలను పునః పరిశీలించి భవిష్యత్ కర్తవ్య విషయమై ఉపసంఘములకు కొన్ని ఉత్తరువులు జారీ చేయవలసియున్నది. ఈ సందర్భంలో నేషనల్ ప్లానింగ్ సంఘమువారు కావించిన సమకాలీన తీర్మానములను నేషనల్ ప్లానింగు కార్యదర్శులు ప్రతిపాదించిన వివిధ పథకములను శ్రద్ధగా పరీక్షించవలసియున్నది. ప్రజానీకముయొక్క జీవితప్రమాణములను పెంపు చేయుటకై దేశంలోని వ్యుత్పత్తి సంపదీ పద్ధతులను సరిచేయవలసియున్నది. దేశంలోనూ, ఇతరత్రాను జరిగిన మార్పులను

2 వ పేజీ చూడుడు

భారతసమస్య గురించి బుధవారం అట్లీ ప్రకటన

కార్యవర్గసభ్యులతో వేవెల్ సమాలోచన

దీర్ఘకాల ఉపయుక్తవిధానమే వేవెల్ ప్రకటన సారాంశం

లండన్, సెప్టెంబరు 17: భారత సమస్యను గురించి ప్రధాని అట్లీ బుధవారం రాత్రి 9-45 గంటలకు (భారతకాలమానం) బి. బి. సి. లో ప్రసంగిస్తాడు.

సరిగా అదేవేళకు లార్డు వేవెలు కూడా ఢిల్లీనుంచి ఒక ప్రకటన చేస్తాడని తెలుస్తున్నది.

ముఖ్యంగా భారత దేశ ఐక్యతా ప్రాధాన్యం విషయమై, స్వపరిపాలన, అధినివేశ ప్రతిపత్తి విషయమై అట్లీ ప్రసంగించవచ్చు.

బ్రిటిషు కార్మిక ప్రభుత్వం కూడా భారతదేశం విషయంలో గత మిశ్రమ బ్రిటిషు ప్రభుత్వ విధానాన్ని అవలంబిస్తుంది. క్రిప్సు సూత్రాలు కార్మికసభ్యుల ఆమోదాన్ని పొందినవే.

కార్యవర్గ సభ్యులతో వేవెల్ సమాలోచన

(యునైటెడ్ ప్రెస్)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17: బ్రిటిషు మంత్రివర్గంతో తాను జరిపిన సంభాషణలను గురించి వైస్రాయి వేవెలు మంగళవారం నాడు తన కార్యవర్గ సభ్యులకు తెలియజేస్తాడు. 18 వ తేదీ రాత్రికే వేవెలు ఒక ప్రకటన చేసే అవకాశం ఎంతైనా వున్నది. లండను సంభాషణల వివరాలను ప్రకటిస్తాడు. బుధవారం లోపుగా ఈ ప్రకటన తప్పక వెలువడుతుంది.

ముక్తసరి ప్రకటన?

వేవెలుసూచన వైఖరి

లండన్, సెప్టెంబరు 16: భారత సమస్యపై లార్డ్ వేవెల్ ప్రకటన బుధవారం లోపుగా వెలువడుతుందని "న్యూస్ క్రానికిల్" రాజకీయవిలేఖరి వ్రాస్తున్నాడు.

వైస్రాయిప్రకటన చాలా ముక్తసరిగా వుంటుందనీ, నాన్గేనాల్గు ముఖ్యమైన పేరాగ్రాఫులు వుంటవనీకూడా తెలుస్తున్నది.

దీర్ఘకాల ఉపయుక్త విధానమే వేవెల్ ప్రకటన సారాంశమై వుంటుందట. క్రిప్స్ ప్రతిపాదనల ననుసరించి ప్రజాపరిషత్తుద్వారా భవిష్యత్ ప్రభుత్వవిధానాన్ని నిర్ణయించడమే ఇందులోనిముఖ్య విషయమని వినికిడి. బ్రిటిషుప్రభుత్వానికి క్రిప్స్ ప్రతిపాదనలే ప్రాతిపదిక అయినప్పటికీ, భారతదేశంకోరే మార్పులను ప్రవేశపెట్టడానికి వీలుండవచ్చు.

ఏది ఎల్లాగైనప్పటికీ బ్రిటిషుప్రభుత్వం వారు తమకు ఇష్టంవచ్చిన ప్రభుత్వాన్ని భారతీయులపై బలవంతాన అమలు జరపనికూడా తెలుస్తున్నది.

రాజకీయఖైదీలు: బ్రిటిష్ప్రభుత్వ వైఖరి

యుద్ధంముగిసినందున అందరినీ విడుదల చేసివేయాలని ఆలోచన

యన్. ఆర్. సర్కార్గారి అభిభాషణ

కలకత్తా, సెప్టెంబరు 18: అమెరికా ఇంగ్లండులు రెండు సంవత్సరాలవరకు తాము యంత్రసామగ్రులను సమ్మందరుగా ఇండియాకు సప్లయిచేయడానికి వీలుండదని స్పష్టంగాచెప్పినవి. అని అమెరికా యింగ్లండులకు ఇండియానుంచి నల్లివచ్చిన పారిశ్రామిక ప్రతినిధి వర్గములోని వారన యన్. ఆర్ సర్కారుగారు అన్నారు. ఇతర దేశాలకే ముందుగా సప్లయి చేయవలసినను గాని ముందుగా ఇండియాకు పెద్ద యంత్రసామగ్రులను సప్లయిచేయ వీలు లేదట.

శరదుంద్రబోసుగారు విడుదలయై తిరిగి బెంగాలుకు వచ్చినందుకు సంతోషించుచున్నామన్నారు.

యుద్ధం ముగిసింది గనుక రాజకీయ నిర్బంధితులనందర్నీ విడుదలచేసివేయవలసనే బ్రిటిషు ప్రభుత్వం నిర్ణయం చేసుకొనినట్లు తనకు తెలుస్తూ వుందన్నారు.

బెంగాలులో మాత్రము ఇంకా రాజకీయ ఖైదీలు చాలామంది విడుదలకావలసియున్నారు.

వైస్రాయి ప్రసంగం

బుధవారం రాత్రి 9-45 గం"

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18: బ్రిటిష్ ప్రభుత్వ ప్రతిపాదనలను గురించి వైస్రాయి లార్డ్ వేవెల్ బుధవారం (19-వ తేదీ) రాత్రి 9-45 గంటలకు రేడియోలో ప్రసంగిస్తాడని తెలుస్తున్నది.

ఇటలీవల్ల రష్యాకు 60 కోట్ల డాలర్లు

యుద్ధనష్టపరిహారం కావాలి

లండన్, సెప్టెంబరు 18: ఇటలీవల్ల యుద్ధనష్టపరిహారముగా 60 కోట్ల డాలర్లు కావాలని రష్యా ప్రభుత్వం కోరుచున్నదని లండనులో ఆరూపకైన అయిదు పెద్ద మిత్రరాజ్యాల విదేశాంగ మంత్రుల సభలో నివేదింపబడెను.

గంటల పంచాంగం

పార్థివ సం॥ భాద్రపద శు॥ ద్వాదశి
1945 సం॥ సెప్టెం 19 బుధవారం
బు॥ ద్వా ఉ 8-7 వరకు తా॥ 2-48 వర్జ్యం ఉ 6-55 మొ 8-30 కు.
శు॥ త్రయో॥ సెప్టెం 20 గురువారం
శు॥ త్ర ఉ 7-11 వరకు తె 5-49 వరకు 2-7 వర్జ్యం ప 9-45 మొ 11-19 కు.

ఆంధ్రపత్రిక
పార్థివ సం॥ భాద్రపద శు॥ ద్వాదశి
బుధవారము

ఆహారపదార్థ లోపము

కేంద్ర ప్రభుత్వ ఆహార సలహా సంఘము, వచ్చే సంవత్సర ఆహార స్థితిని గురించి హెచ్చరించుచూ ఏకగ్రీవముగా చేసిన తీర్మానము ప్రజలకు తీవ్రాందోళన కారణము కాకమానదు. "బియ్యపు ఉత్పత్తి దేశకనిసావసరములకు 10½ లక్షల టన్నులవరకు తగ్గును. కాబట్టి ఏవిధమైన కంట్రోలు పంపక విధానములుగాని, సాధారణ ఉత్పత్తి లోపించినపుడు ఏర్పడే తీవ్ర క్షామములను దుర్మరణములను ఆపజాలవు అను విషయమును ఈ సంఘమువారు తెలియచేయుచున్నారు." అని చెప్పి ఇతర దేశములనుండి తగినంత సరకును దిగుమతిచేయ సదుపాయములు నిచ్చుటకు సార్వభౌముని ప్రభుత్వమునకు నచ్చచెప్పవలసినదిగా, భారతప్రభుత్వమునకు హెచ్చరిక చేసిరి. 1943 సం॥లో దుర్భరక్షామమునకుగురిఅయిన బెంగాలుమొదలైన ప్రాంతములందే తిరిగి క్షామము వచ్చు సూచనలున్నవని ఈ సలహాసంఘసభ్యుడు హృదయనాథ కుంజ్రూగారు చెప్పుటేగాక, కేంద్ర ప్రభుత్వ ఆహారసభ్యుడు కూడ తెలిపియుండెను. పంటలు సన్నముగ లేకపోవుటచే, బెంగాలు క్షామప్రమాదమునకు గురికానున్నదని దిగుమతుల నేర్పరచవలెనని జాతీయపక్ష నాయకుడు జాన్ జెనర్జీగారు ఈ మాసారంభమున భారతమంత్రికి తంతివార్త నంపియుండిరి.

పరిస్థితులీ విధముగ నుండగా జులైమాసములో బెంగాలురాష్ట్ర గవర్నరు, ఆ రాష్ట్ర ఆహారస్థితిని గురించి ఉపన్యసించుచూ గత 18 మాసముల లోనూ అపుడున్నంత బాగా లేదని వర్ణించిరి. అంతేకాక, సింహళమునకు ఆరు మాసములకు సరిపడిన బియ్యము కూడ ఎగుమతిచేసినట్లు తెలిపిరి. మరి దేనిని చూచుకొని సంతృప్తి చెందిరో, సింహళమునకు ఎలా ఎగుమతిచేసిరో చెప్పుట కష్టము.

ఆ సమయములోనే లోకోద్ధరణ సంఘరాయబారము వారు ఈ దేశములో కొన్ని ముఖ్యవసరములైన సరకులను కొనుటకు అవకాశమున్న దేమో చూచుటకు వచ్చిరి. దేశీయులకే, ఆహార దుర్భిక్షములు లోపించి యుండగా ఈ సంఘమునకు సరఫరా చేయగూడదని, దేశీయుల అవసరములను వదలి శత్రువిముక్త ప్రదేశముల అవసరములను ముఖ్యముగా పరిచయుల గర్హనీయమని అప్పుడు పత్రికలేగాక, భారత నాగరికజ్ఞసంఘమువారు కూడ ప్రకటించియుండిరి. కాని ఆనిరసనము చేసి భారతప్రభుత్వ సుసన్నుకై, ప్రయత్నము లేదు. లోకోద్ధరణ సంఘముబాయు తమకు కావలసిన వాటిని గురించి ఒడంబడికకూడ చేసికొనిరి. గత క్షామసమయమున బెంగాలుకు సాయముచేయ ఈసంఘము తిరస్కరించినది.

ఒకవైపున ఈవిధమైన చర్యలు జరుపుచూ, పరిస్థితి ఆశావంతముగ లేదని ప్రకటనలు చేసిన ప్రయోజన మేమిటో ప్రభుత్వమే గ్రహించవలసి యున్నది. అది నుండి జాగ్రత్తపడిన లాభమున్నది గాని, తీరా చేయిజారిపోయిన పిమ్మట దుఃఖించిన లాభ మేమున్నది!

రానున్న లోపమును సర్దుకొనుటకు బర్మానుండి బియ్యమును దిగుమతిచేయ ఏర్పాటు కావింపవలెనని ప్రపంచ బియ్యం ఉత్పత్తి మిగులులో భారతదేశమునకు పూర్ణమైన భాగమును ప్రత్యేకించవలసినదిగా కేంద్ర ఆహార సలహాసంఘమువారు తమ తీర్మానములో సూచించియుండిరి.

ఈ సూచన సక్రమమైన దైనప్పటికీ ప్రస్తుత పరిస్థితులలో ఎంతవరకు సాధ్యమనునది అనుమానాస్పదము. బర్మానుండి బియ్యము సకాలములో దిగుమతి అయ్యే సూచనలు లేవని, ఆ విషయమై ఎక్కువ ఆశలు పెట్టుకొనవద్దని ఈ మధ్యనే హెచ్చరిక చేయబడినది. ఈ విషయమై ముచ్చటించుచూ కేంద్రప్రభుత్వ ఆహార సభ్యుడు ఇట్లు తెలిపెను. "1946 సం॥లో ఆహారస్థితి 1945 సం॥ కన్న తక్కువ కష్టముగా నుండునని అనుకొనుటకు వీలు లేదు. యుద్ధకారణముగా దెబ్బ తిన్న యూరపుదేశములకు ఎక్కువగా ఆహారపదార్థములు కావలసి యున్నది. బర్మా, సయామ్, ఇండోచైనాలనుంచి కొంత సరకు వచ్చే అవకాశమున్నప్పటికీ, అలా వచ్చే సరకు మాకు తెలిసినంత వరకు చాలా కొద్ది. అంతేకాక భారతదేశమువలె ఈ దేశముల నుండి, సరకు కావలెననే వారు ఇంకా చాలామంది యున్నారు. మన దేశమునకు బర్మానుంచి రావలసిన దానికి సాధ్యమైనంత గట్టిగ ప్రయత్నిస్తాను. వైగా నిర్ణయాధికారము భారత ప్రభుత్వ హస్తములలో లేదు. కాబట్టి బర్మా నుంచి వచ్చే సరకు మనం కోరే దానికన్న చాలా తక్కువగానే వచ్చునని మన కార్యక్రమము ఏర్పరుచుకొన్న మంచిది." అందువల్ల కేంద్రప్రభుత్వ ప్రయత్నములను రాష్ట్రప్రభుత్వ ప్రయత్నములను సమన్వయ పరచవలెననీ, ఆహారపదార్థ ప్లానింగు కమిటీ ఒకదానిని ఏర్పరచితిమనీ నర్ శ్రీవస్తవాగారు తెలిపిరి. అధికాహార ఉత్పత్తి కార్యక్రమము 1947 సం॥ వరకే నిర్ణయింప బడినప్పటికి అపైన కూడ సాగించుటకు నిర్ణయించిరట. ఆహారకార్యవిధానములో బ్రిటను అమెరికాలు ఏ కార్యక్రమమును అనుసరించినవో పరిశీలించి తెలిసికొనుటకు భారత ప్రభుత్వము తరఫున ఒక ఉద్యోగి ఆ దేశములకు వెళ్లుటకు ఏర్పాటు చేసిరి. ఈయన పరిశీలన ఫలితములు ముందుకు ఉపయోగపడవచ్చును గాని సత్వరావసరమునకు విశేషము ఉపయోగము కాజాలదు. కాబట్టి అమెరికా నుండి ఆహారపదార్థము అవసరమైనంతగ దిగుమతులవుటకే ఆ దేశ ప్రభుత్వముతో ఏర్పాటు చేసికొనుట అవసరము.

అధికాహార ఉత్పత్తి కార్యక్రమము, కేవలము నినాదకార్యక్రమమేగాని, అంతకన్న జయప్రదము కాలేదని ఫలితములు చెప్పుచున్నవి. ఆ కార్యక్రమము సమీక్షించి, అధికముగా సాగు లోకి వచ్చిన పక్షిన ఏకరముల సంఖ్య తెలియుచున్నది కాని, పదార్థ ఉత్పత్తి ఎంతవరకు అధికమైనది తెలియుటలేదు.

కాబట్టి ఈ స్థితిలో బర్మా ఇండోచైనా, సయాము, అమెరికా దేశములనుండి వీలైనంత దిగుమతులకు ఏర్పాటుచేసుకొని, వాటి రవాణాకు అవసరమైన సౌకర్యాలను ఇచ్చుటకు బ్రిటిషుప్రభుత్వము మీద ఒత్తిడిచేయుటేగాక, భారతదేశము నుండి, ఏవిధమైన ఆహారపదార్థ సరకు ఇతర ప్రాంతములకు ఎగుమతికాకుండ చూడవలసి యున్నది. ఇదివరకు అటువంటి ఒప్పందము లున్నప్పటికీ రానున్న ప్రమాదపరిస్థితిని గమనించి, వాటిని వదలుకొనుట అవసరము. యుద్ధము ముగియుటవలన ఈ దేశములో ఉన్న మిత్రరాజ్యసైన్యములు కూడ శీఘ్రముగ స్వదేశములకు తరలిపోవచ్చును. ఆ కారణముగా సామాన్యపౌరులకు ఇకముందు ఎక్కువగా ఆహారపదార్థములు లభ్యపడవచ్చును.

రాష్ట్ర కార్యవర్గం

(1-వ పేజీ తరువాయి)

వారు జైలులో ఇప్పుడుఉన్నారు. అందులో కొందరికి వేసిన దీర్ఘకాల శిక్షలను బట్టి, మామూలుకోర్టులో జరిగే న్యాయమును, పరికీలించకుండానే శిక్షలు విధించబడినట్లు స్పష్టపడుచున్నది. దీనిని ఉదాహరణము మారు సం॥లకు పైబడిన శిక్షలు. యుద్ధాలు ఆఖరైనపిమ్మట అటువంటి వారినికూడా జైలులో ఉంచుట న్యాయముకాదు. అవసరమున్నూ లేదు. మరియు దేశమందంతట ఇప్పుడు ఎన్నికలు జరుపబోవుచున్నారు. గనుక అట్టివారినికూడా వెంటనే విడుదలచేయుట అవసరమైయున్నది.

విచారణసంఘ నియామకం

ఆలీపూరు జైలులో 1942 సెప్టెంబరు వినాయకచతుర్థి రోజున జరిగిన లాఠీచార్జి విషయమున్నూ, షైదీలకుకలిగిన నిర్బంధ విషయమై చెత్తముదెబ్బలు కొట్టిన విధానాన్ని గురించిన్నీ ఆ జైలునుండి విడుదలై వచ్చినవారిని విచారించి రిపోర్టు చేయుటకు ఈక్రింది వారినికమిటీగా ఏర్పాటు చేయుచుమైనది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం, శరణు రామస్వామిచౌదరి, నూనంటి బాబినీడు, మరుపిళ్లిచిట్టి, హెచ్. సీతారామరెడ్డిగారలు.

ఎన్నికలు: అనర్హత

120 రోజులు ఎలెక్షనులకు ముందు అధిక సం॥మునందు ఆ నియోజకవర్గములో నివసించియుండవలెను. అనే రూలు డిటెన్యూలకు, రాజకీయ సంబంధములో జైలులో ఉండినవారికి ఎంతమాత్రము అన్వయించరాదు. ఆ రూలులోనే చెప్పిన ప్రకారము తిరిగి ఆ నియోజకవర్గములోనికి రావలెను. అనే ఉద్దేశము డిటెన్యూయొక్క మనస్సులో ఉన్నంతకాలము ఆనియోజకవర్గమునందునివసించుచున్నటే భావించవలెను. ఇదే సిద్ధాంతము ఇంగ్లీషు సిద్ధాంతముకూడా అయిఉన్నది. రాజకీయ ఖైదీన్యూఅయినా, షైదీఅయినా, ఒకచోటనుండి మరియొకచోటకు మార్చబడుచున్నాడు. కనుక తనంత తానే దేశము వదిలిపెట్టి మరియొకదేశము వెళ్లినట్లు అర్థము లేదు. ఈ విషయములో కోర్టుల తీర్పులుకూడా ఉన్నవి. అందుచేత ఈ రూలు వలన చేసిన అపార్థము రద్దుచేయబడవలెను.

ఎలెక్షను రూల్సులో సంవత్సరంగాని పైగా గాని శిక్షబడినవానికి అయిదు సంవత్సరమువరకు మళ్లీ అభ్యర్థిగా నిలుచుటకు వీలులేదని చేసిన రూలు న్యాయవిరుద్ధమైనది. దేశస్వతంత్రము కోసము జైలుకుపోవుట సంవత్సరమైనా, పది సంవత్సరములైనను నేరముగా భావించకూడదు. అది నేరము అనేభావము మరల అయిదు సం॥ల వరకు నిషేధమనుట న్యాయముకాదు. కనుక రద్దుచెయ్యాలి.

శరత్ బాబు కభినందనం

శ్రీయుత శరత్‌చంద్రబోస్ గారి విడుదలకు మహాసంఘమువారు ఆయనకు అభినందించుచున్నారు.

నేషనల్ ఆర్మీ

ఇండియన్ నేషనల్ ఆర్మీ వారిపైన అంతర్జాతీయ న్యాయసూత్రముల ప్రకారము ఏవిధమైన చర్యలను తీసుకొనక విడిచిపెట్టవలెను.

నిషేధం తొలగించాలి

కాంగ్రెసు పోషలిస్టుపార్టీ ఫార్వర్డ్ బ్లాక్ వారిపై నిషేధములను తొలగించి శ్రీ జయప్రకాశ నారాయణ, మొదలైనవారిని విడిచిపెట్టి, శ్రీ రామ మనోహర లోహియా మొదలగు వారిపైని ఆంక్షలను తొలగించవలసినదని ఈ సంఘము వారు కోరుచున్నారు.

ఉత్తరవిశాఖ

ఉత్తర విశాఖపట్నంలో పరిస్థితులు 1943 తుట్టాను అనంతరము పేటివరకు కూడ దుర్భరముగానే ఉన్నవి. ఆ పరిస్థితులలో తమకుగల కార్యసహాయము, ధనసహాయము, వైద్యసహాయము చేసిన వారందరికి అభివందనములు.

ప్రస్తుతము అనావృష్టివల్లనూ, బర్మా కొందిశీకుల సమస్య మూలమునను మరి కొంత మహా కాటకము చూపట్టుచున్నది. ఇటువంటి దుస్థితి నివారించుటకు ఈ దిగువ పనులు జరిగించుట అధికారుల ప్రథమ కర్తవ్యమై యున్నది.

(1) జమీందారీ ప్రాంతమని ఉదాసీనత వహించక, యుద్ధానంతర వ్యవసాయాభివృద్ధి విధానములో విశాఖపట్నంకు ప్రత్యేకించబడిన మొత్తము నుండి గాని, జమీందారులచే గాని కరువు నివారణ పనుల క్రింద ఉ॥ వి॥ జిల్లాలోని నాగావళి, సంశధార, మహేంద్రతనయ, బాహుదానదులకు ఆనకట్టలు కాలువలు నిర్మాణము వెంటనే ప్రారంభించాలి.

(2) జమీందారీ ప్రాంతాలలో ఎన్నో ఏండ్లనుండి సరియైన మరమ్మతులు లేక శిథిలమైయున్న జలాశయాలన్నీ సరైన మరమ్మతులు వెంటనే చేయించవలెనని జమీందారులకు తాఖీదులు చేయాలి.

(3) ప్రస్తుతము సాగులు కాని ప్రాంతాలలోని రైతులవద్ద శిస్తులవసూళ్లు నిలుపు చేయుమని జమీందారులకు ఉత్తర్వు చెయ్యాలి.

(4) కరవు నివారణ పనుల కింద ప్రస్తుతము వేయనున్న రోడ్డు పనులు నిలిపివేయమని పైఅధికారులు సూచిస్తున్నట్లుగా తెలుస్తున్నది. నేటి పరిస్థితులలో అల్లా ఆపివేయడము చాలా అన్యాయము గాన ప్రస్తుతం నడుస్తున్న కరవు నివారణ పనులన్నీ సక్రమముగా చేయించవలెను.

(5) ఇదివరకు ప్రకటించినట్లుగా యీ సెలాఖరుతోనే అనాసులైన బర్మా కొందిశీకుల ఎలవన్సులు నిలుపుదల చేయకుండా, తిరిగి బర్మాతో సక్రమ పద్ధతులపై రాకపోకల సౌకర్యాలేర్పడు వంతవరకు పై ఎలవెన్సులు ఇస్తుండాలి.

(6) కోస్తాగ్రామాలలో క్షామపరిస్థితులు మలేరియా జ్వరాలు అంటు జాడ్యాలు, సరిగా తగ్గకయుండే, అసేకచోట్ల ఉచిత భోజనశాలలు మూసివేయడము, కొన్ని రూరల్ వైద్యసహాయ కేంద్రాలు కూడ రద్దుచేయతలపెట్టె ఈసందర్భములో ఈకమిటీవారు తమ అసంతృప్తిని ప్రకటిస్తూ, పూర్తిగా ఆప్రాంత ప్రజలు కోలుకొని కూలి నాలి పనులకు పోగలిగే వరకు వాటిని యథావిధిగా తెరిచి నడిపించడము ప్రభుత్వ కనీస ధర్మము, అత్యవసరమనీ హెచ్చరిస్తున్నారు.

ఒరిస్సాలో విద్యాసౌకర్యము

ఒరిస్సా రాష్ట్రములో ఉన్న తెనుగు వారికి పాఠశాలలో తెనుగు చదువుకొనుటకు ఎట్టి సౌకర్యములు ఇవ్వక మాతృభాషాభివృద్ధికి ఆటంకపరచుట న్యాయము కాదు. ప్రభుత్వ మెట్టి దైనను, యెవరి చేతిలో ఉన్నను, ప్రభుత్వము క్రింద నివసించుచుండే ఇతరులకు కూడా వారి వారి మాతృభాషలో విద్యను నేర్పుటకు తగిన ఏర్పాటుచేయుట గవర్నమెంటువారి విధియైయున్నది. కాబట్టి ఈ నిర్బంధమును తొలగించి ఇంతకు పూర్వము ఉన్నట్లుగనే తెనుగువారికి తెనుగుభాషలోనే విద్య నేర్పుటట్లు దోర్పాటు చేయుట ఒరిస్సా గవర్నమెంటుయొక్క విధియై యున్నది.

డామిసైలు సర్టిఫికేటు

మరియు ఒరిస్సారాష్ట్రములో వుండే తెనుగువారికి ఒరిస్సాప్రజలతో సమానమైన పౌరహక్కు పొందుటకు 50 సం॥లు నివసించి ఉండవలెనని ఉపసంఘం వారివలన సూచించబడిన సూచన న్యాయవిరుద్ధమైనదనిన్నీ, ప్రమాణములోని మరే దేశములోనూ ఇటువంటి దీర్ఘకాల నిర్బంధము లేదనిన్నీ, ఆకారణముచేత 50 సం॥ల నిర్ధారణను ప్రభుత్వమువారు నిరాకరించవలెనని కోరుచున్నారు.

హిందీ ప్రచారసభ

దక్షిణభారత హిందీ ప్రచారసభవారు మద్రాసురాజధానిలో జేయభావమైన హిందుస్థానీని వ్యాపింపజేయుటకుగాను అఖండమైనసేవ చేయుచున్నారు. ఈ సభయొక్క 25 సం॥పు రజతోత్సవము జరుగు కాలములలో ఆంధ్రదేశ కమిటీవారు అభినందనముల తెలియజేయుచున్నారు. ఆ ఉత్సవములకు మహాత్మా గాంధీగారు అగ్రాసనాధిపత్యము వహించుచున్నందుకు ఈ కమిటీవారి ఆనందమును పలుకుచున్నారు.

దక్షిణఇండియాలో ఉండే ప్రజల కంటే వారిలో ముఖ్యంగా కాంగ్రెసు కమిటీలకు కాంగ్రెసువారికి ఈ కమిటీ వారు చేయు విజ్ఞాపన ఏమనగా ఈ రజతోత్సవము విషయములో అన్నివిధముల గల దక్షిణభారతసభవారికి తోడ్పడుచూ రాబోవు రజతోత్సవమునకు జరుగుచు చేకూర్చవలసినదని కోరుచున్నది.

కమ్యూనిస్టులపైఅంక్ష

(1 వ పేజీ తరువాయి)

కార్యక్రమం ఏదీ ఇప్పుడు లేదుకాబట్టి, కాంగ్రెసు పార్లమెంటరీ కార్యక్రమాన్ని విజృంభించి అనుసరించాలన్నది మహాత్ముని వాదన. పార్లమెంటరీ ఉపసంఘం మహాత్ముని విధానాన్నే అవలంబిస్తుం దనుకోవచ్చు. నియోజకవర్గాలన్నిటిలో ప్రతిష్ఠానికి-ముస్లిం, షెడ్యూల్డ్ తరగతుల స్థానాలకు పైతం-కాంగ్రెస్ పోటీచేస్తుంది.

అభ్యర్థుల నియామక విషయంలో కాంగ్రెస్ ఏ పద్ధతిని అనుసరించేదీ ఇప్పటప్పుడే చెప్పడానికి సాధ్యపడదు.

వైస్రాయి కార్యవర్గంలో ప్రముఖ వ్యక్తులనే- అగ్రశ్రేణికి చెందిన నాయకులనే- చేర్చాలన్నది తన కృష్ణపథమైనట్లు సిమ్లా సమావేశ సందర్భంలో కాంగ్రెస్ స్పష్టపరిచింది. ఎన్నికలకు అభ్యర్థులను నియమించడంలోకూడా కాంగ్రెస్ ఇప్పుడు ఇదేపద్ధతిని అవలంబిస్తుందేమో చూడవలసివున్నది. కాంగ్రెస్ పెద్దలలో కొందరు ఇక పరవులను స్వీకరించినట్లయితే కాంగ్రెస్‌వర్కింగ్ కమిటీని తిరిగి ఏర్పాటుచేయవలసివుంటుంది. వర్కింగ్ కమిటీని మార్చవేయడం అవసరమనే కొంతమంది నాయకుల అభిప్రాయమై వున్నది.

వోటర్ల జాబితాలు ఏ మాత్రం సంతృప్తికరంగా లేవు. నివాసపు మరతును బట్టి చూసినట్లయితే, డిటెన్యూలు గానూ, తదితర విధంగానూ కారాగార బద్ధులై వున్న కాంగ్రెస్ వాదులు తమ వోటు హక్కును కోల్పోవలసి వస్తుంది. ఎన్నికలు ఘోష్ఠిగా జరగడానికి వీలుంటుందని లండను నుంచి అధికార ప్రకటన వెలువడింది. కాబట్టి, ఈ నివాసపు మరతును ప్రభుత్వం తొలగించ వచ్చు.

ఎన్నికల ప్రణాళిక

కాంగ్రెసువారి యెన్నికల ప్రణాళిక ప్రజాపక్షపాతి కావలసి వస్తుంది. బ్రిటిషువారు అధికారాన్ని సత్వరమే భారతీయులు పరం చేయకూలన్నదే ప్రణాళికలోని ముఖ్యాంశమై వుండగలదు. రాష్ట్ర యెన్నికల విషయంలో ఇది చాలా ప్రధానమైన అంశం.

కేంద్రప్రభుత్వంలో మార్పులు రావడానికి వ్యవధిపట్టి, కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసువారికి మెజారిటీ వచ్చినట్లయితే ఏ మరతులపై కాంగ్రెసువారు రాష్ట్రాలలో అధికారాన్ని స్వీకరిస్తారు? గవర్నర్లు ప్రత్యేకాధికారాలు రద్దుకావాలని కాంగ్రెస్‌వారు పట్టుపడతారా? గవర్నర్లు అందుకు ఒప్పుకుంటారా? రాష్ట్రాలలో మిశ్రమ మంత్రివర్గాలు ఏర్పడవచ్చునని తరచు వింటూన్నాము.

రాజ్యాంగ రీత్యా ఈ ప్రత్యేకాధికారాలఅసంబద్ధతను ఖండించడానికి చాట భారతమంత ప్రకటన అనవసరం. కాంగ్రెసుయెడల ముస్లీంలీగుకు మిత్రభావం ఇదివరకూలేదు; ఇప్పుడూ లేదు. ముస్లింస్థానాలలో అధికభాగాన్ని ముస్లీంలీగు గెలుచుకున్నట్లయితే, లీగు సభ్యులకు కూడా గవర్నర్లు మంత్రిపదవులకు తీసుకోదలచినట్లయితే, అప్పుడు క్లిష్టపరిస్థితి ఏర్పడవచ్చు. ఎన్నికల ప్రణాళికను తయారు చేయడంలో కాంగ్రెసు ఈ అంశాలన్నిటినీ ఆలోచించక తప్పదు.

నేషనల్ ప్లానింగు కమిటీ

(1-వ పేజీ తరువాయి)

ఉల్లేఖించి, వివిధ ఆర్థికపథకాలవలన ఈ మార్పులవల్ల ఎట్టి సాధకబాధకాలు కలిగేదీ సవివరంగా తెలియజేస్తూ ఒక ప్రకటన తయారుచేయవలసి యున్నది. ప్రస్తుతం మనకు లభించగల సాధనసంపత్తితో ఏయే పథకాలు ఉపక్రమించదగినవి తెలుపుతూ ప్రాధాన్యాన్ని అనుసరించి వాటిజాబితా ఒకటి తయారుచేయవలెను."

6 వతారీఖున జరుగనున్న సంఘసమావేశంలో ఈ వివిధ విషయములు చర్చింపబడతై. ఈ సమస్యలగూర్చి రిపోర్టు తయారుచేయడానికిగాను ఒక ఉపసంఘము నియమింపబడినది. ఉపసంఘంలో డా॥ జాన్ మాథై, సర్ సి. వి. మెహతా, ఎ. డి. శ్రాఫ్, మరుగుదేవార్, ప్రొ॥ కె. టి. షా సభ్యులుగా నియోగింపబడినారు.

లోగడ కావించిన తీర్మానాన్ని పురస్కరించుకొని 29 ఉపసంఘములయొక్క కార్యదర్శులు తమ తమ నివేదికలను పునఃపరిశీలించవలెనని కోరుతూ చేరొక తీర్మానము కావింపబడెను. జె. ఆర్. డి. టాటా, అంబాలాల్ సారాభాయ్, షైలేష్ మెహతా ఈ సమావేశంలో పాల్గొన్నారు. పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ సభ్యులకు స్వాగతమిస్తూ ఇలా ఉపన్యసించాడు "గత అయిదేళ్లలోనూ ప్రజల ఆలోచనలలో పెద్దమార్పులు కలిగినై. భారతదేశము జపానుగా పరిణమించవలసిన సమస్యలు అధికం కన్పిస్తవి. ప్లానింగ్ కమిటీయొక్క ప్రయత్నాలవల్ల నేమి సంఘటనలయొక్క ఒత్తిడి వల్ల నేమి ప్లానింగుకై అనేక ఆర్థిక పథకాలు ప్రతిపాదితమైనవి. దేశంలోని రాజకీయ పరిస్థితులకొక విస్పష్టమైన ఆకారం లేకపోవడం చేతనూ, ముందుపరిస్థితులెట్లా నూరునో ఊహించలేక పోవడంచేతనూ, కమిటీవనికుంటుపడుతూంది. ప్లానింగు సహజంగా స్టేట్‌మీదనే ఆధారపడిఉంటుంది. మన ఇప్పటి ప్రభుత్వము ప్లానింగుచేసి పారిశ్రామికాభివృద్ధి కలిగిస్తుందని ఆశించడం పెద్ద పొరపాటు. దీనికి ప్రజాప్రాతినిధ్యంలేక జాతీయ ప్రభుత్వము అవసరము. కాని ఇట్టి ప్రభుత్వము మరకెప్పుడు లభించునో చెప్పజాలము."

బాలహిట్లర్ జన్మించాడా?

ఇవాబ్రౌన్ అదృశ్యహేతువు

(ఇండియా ప్రెస్ సర్వీస్)

లండన్, సెప్టెంబరు 16: "మరొక హిట్లర్- అతడే బాలహిట్లర్!-ఇప్పటికీ పుట్టివుండవచ్చు. ఇప్పటికే పుట్టివుండకపోతే, ఇక ఒకటిరెండు మాసాలలో పుట్టవచ్చు," అని 'సండే క్రానికల్' ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. ఈ ప్రకటనలోని మిగతా విశేషాలు ఇవి: ఇవాబ్రౌన్‌ను ఏవిధంగానైనా పట్టుకోవాలని జర్మనీని మిత్ర అధికార్లు గాలించివేస్తున్నారు. ఇవాబ్రౌన్ అనే పడుచును నాజీనియంత హిట్లర్ వివాహమాడాడనే వార్త ఇదివరకే వచ్చింది. హిట్లర్ ఇవాబ్రౌనుల పెళ్లితంతును నాజీనాయకులు యుద్ధాంతానికి పూర్వం గబగబా పూర్తిచేసివేశారు. అప్పటినుంచి ఆమె కనబడకుండా మాయమైపోయింది. హిట్లరుకు వారసుణ్ణి కనాలన్నదే ఆమె సంకల్పంకావచ్చు. అనుకూల పరిస్థితి ఏర్పడగానే ఆమె బయటపడవచ్చునని ఒక ఊహ."

టర్కీ యుద్ధసన్నాహాలు

లండను, సెప్టెంబరు 17: టర్కీ-ప్రభుత్వం 15 లక్షల సైన్యమును సిద్ధపరచియున్నది. యుద్ధావసరములకు టర్కీ ప్రభుత్వం ఎంతసేనను సమకూర్చగలదో అంతసేనను సమకూర్చియున్నది. కారణమేమిటనగా, రష్యాకు, టర్కీకి వివాద మెక్కువగా నున్నది. రష్యా ప్రభుత్వమున్నూ టర్కీయున్నూ డార్డిసెల్సుపై జాయింటు అధికారం వహించవలెనని రష్యా కోరుతోంది. తనతోబాటు రష్యాకు అధికారము నొసంగుటకు టర్కీ అంగీకరించవలేదు. రష్యాకు తన సముద్రతీర స్థావరమును కవులుకు యిచ్చుటకు టర్కీ అంగీకరించలేదు. డార్డిసెల్సుపై అమెరికా ఇంగ్లాండు ఫ్రాన్సు టర్కీతో సహా రష్యా కూడా అధికారం కలిగియుండవచ్చునని టర్కీ ప్రభుత్వం వాదిస్తోంది.

టర్కీ రష్యాల సరిహద్దు ప్రాంతాలను మార్పుచేయుటకు టర్కీ అంగీకరించుట లేదు.

అటువంటి మార్పులు జరిగితే ఎదిరించి ధిక్కరిస్తానని టర్కీ అనుకున్నది.

ఇండోచైనాలోకి ఫ్రెంచి సేననిషేధం

లండన్, సెప్టెంబరు 17: ఫ్రెంచి ఇండోచైనాలోనికి ఫ్రెంచి సేనలను జనరలు ఆలెక్సాండ్రీగారు తీసికొని రావలెనని సంకల్పించగా అచటనున్న చైనా సేనాపతి యగు జనరలు తాహోంగుగారు ఆటంక పరిచారు. ఫ్రెంచి సేనలను ఇండోచైనాలోనికి రానివ్వవలసినదిగా చైనా ప్రభుత్వం తనకు ఉత్తర్వు యివ్వలేదన్నారు.

జాతీయ ముస్లింలు

1 వ పేజీచూడుము

ఎన్నికలు-అప్రోర్లు

లాహోర్, సెప్టెంబర్ 17: ఆల్ ఇండియా మజ్లిసే అప్రోర్ యొక్క కార్యనిర్వాహక వర్గసమావేశము నేటితో ముగిసినది; ఇతర రాజకీయపక్షాలతో సంబంధం పెట్టుకోకుండా ఒంటరిగా యెన్నికలలో పోటీచేయ నిశ్చయించుకొన్నారు. కాన యెన్నికలలో వీరు ఖాన్సర్ల సాయము మట్టుకు స్వీకరించవానికి అంగీకరించారు.

అప్రోర్ల యెన్నికలఖర్చులను రాజకీయ నీతిని, కార్యప్రణాళికను తెలియజేస్తూ కార్యనిర్వాహకవర్గము ఒక నివేదికను తయారుచేసింది.

ఖాన్ అలీగుల్‌ఖాన్ ఉపన్యాసము

పిషావర్, సెప్టెంబరు 16: నేడిక్కడ జరిగిన బహిరంగ సమావేశంలో ఖాన్ అలీగుల్‌ఖాన్ ఉపన్యసిస్తూ ఇలా అన్నారు: "దేశంలోని ముస్లీములలో రెండు వర్గాలున్నవి. ఒకవర్గము హిందువులను శత్రువులుగా పరిగణిస్తుంది; రెండవవర్గము బ్రిటిషువారిని శత్రువులుగా చూస్తుంది. నేనీ రెండవ వర్గానికి చెందినవాణ్ణి.

ప్రతీ పశక్తులు సామ్రాజ్యశక్తులతో చేకులుకలిపి కాంగ్రెసుయొక్క త్రివర్ణ పతాకను నియంత్రించ ప్రయత్నిస్తున్నాయి. కాని, ప్రజలలో రాజకీయ జాగృతి నీర్పడింది; అందుచేత ఈ ప్రయత్నము విఫలము కాకమానదు."

సి. ఆర్. ఎన్నిక అక్రమం

తమిళనాడు కాంగ్రెస్ కార్యవర్గతీర్మానం

మదరాసు, సెప్టెంబరు 18: తమిళనాడు కాంగ్రెసు కార్యవర్గ సమావేశం నేడు హిందీప్రచార భవనమునందు కామరాజ నాడారుగారి అధ్యక్షతను జరిగెను. తిరుచంగూడునుండి రాష్ట్రకాంగ్రెసుసంఘమునకు సి. రాజగోపాలాచారిగారిని ఎన్నుకొన్న ఎన్నిక అక్రమమనియు, ఆ నాటికి రాజాజి పావలాసభ్యుడయిన కాలేదనియు, సభ్యులను చేర్చుకొనుట గూడ జరుగలేదు. కనుక సదరు ఎన్నిక క్రమవిరుద్ధమని, తీర్మానించబడినట్లు తెలియుచున్నది

ఆంధ్ర వర్కింగు కమిటీ తీర్మానం

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు వర్కింగు కమిటీ నేడు 2-30 గం. టి. ప్రకాశంగారి యింట, వారి అధ్యక్షతను సమావేశమయినపుడు సి. రాజగోపాలాచారిగార్ని గూర్చి యీ దినవ రీతి తీర్మానించబడెను.

"రాజగోపాలాచారిగారు గత నాలుగు సంవత్సరములలో కాంగ్రెసు తీర్మానాలకు సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ప్రవర్తించినందున (1) యుద్ధమునకు సహాయం చేయుట, (2) ఆగస్టుతీర్మానం దేశానికి నష్టదాయకమని క్రిప్సుసూచనలు నిరాకరించుట తప్పని ఆగస్టు అల్లరులవలన బ్రిటిషువారికి కోపంవచ్చినదనీ వారికి కోపంవచ్చే కార్యాలేవి చేయగూడదని, ప్రచారంచేస్తూ, కమ్యూనిస్టులతో చేరులు కలిపి వారి దేశనాశన విధానమునకు కాంగ్రెసుకి వ్యతిరేకంగా నున్నవానికి అధికంగా నిలుచి, గవర్నమెంటు నిర్బంధ విధానమును, అడ్డి తప్పించుకు తిరుగుచుండుట చేతను, రాజగోపాలాచారి పార్టీవారమని చెప్పి ఆగస్టు తీర్మానానికి వ్యతిరేకులమని చెప్పి కొందరు వ్రాసియిచ్చి జెయిలునుండి విడుదల చేయించుకొనుట చేతను, యీ విధముగా కాంగ్రెసుకి వ్యతిరేకంగా నున్న వారిని కాంగ్రెసు వర్కింగు కమిటీ సభకు పదేపదే ఆహ్వానించుట ప్రజలకు అసంతృప్తి కలిగించుచున్నదనియు, వీరి ప్రచారం కాంగ్రెసును ప్రజలనుండి దూరం చేయుచున్నదనియు, అట్టివారిని కాంగ్రెసులో చేర్చుకొనుట అక్రమమనియు, యికముందు వీరిని వ. క. సభలకు ఆహ్వానింపక తనుగుర్య గైకొనవలెననియు కాంగ్రెసు అధ్యక్షులను ఆజాద్‌గారికి విధ్యుక్తం చేయుచు తీర్మానించబడెను.

రాష్ట్ర ప్రజాభిప్రాయానికి విరుద్ధమని రాష్ట్రపతికి తంతి

చెన్నపురి, సెప్టెంబరు 18: శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు రాష్ట్రపతి అజాద్ గారికి ఈ క్రిందివిధంగా తంతినిచ్చారు:—

చెన్నరాష్

పంజాబులో ఎన్నికల సంరంభము

లాహోరు, సెప్టెంబరు 15: పంజాబులో ఎన్నికల సంరంభము హెచ్చుచున్నది. ఎన్నికలలో తమ యాధిపత్యపు పోటీచేయ వివిధ పక్షములవారు సన్నద్ధులగుచున్నారు. అనేక ముస్లిం నియోజక వర్గములలో లీగు అభ్యర్థులకును, యూనియనిస్టుపార్టీ అభ్యర్థులకును తీవ్రమగు పోటీజరగు సూచనలు కనుపించుచున్నవి. యూనియనిస్టుపార్టీలో చేరిన మహమ్మదీయులకు లీగునందలి మహమ్మదీయులకు యేదో ఒకవిధమైన ఒప్పందపెట్టికి కుదుర్చుటకు సర్ ఫిరోజ్ ఖాన్ నూను గారు ఆఖరు నిమిషములో ప్రయత్నము చేయునని, ఈసందర్భమున త్వరలో ఆయన పంజాబు ప్రధాని నిజర్ హయత్ ఖానుగారిని కలిసికొనునని అనుకొనుచున్నారు. కాని యిట్టి ఒడంబడికకు అవకాశములేదని పరిశీలకులు తలచుచున్నారు. యూనియనిస్టుపార్టివారు కొన్ని మహమ్మదీయ స్థానములకు జరుగుపోటీలో ఓడిపోయినను మహమ్మదీయ నియోజకవర్గములలో సైతము లీగుకు మెజారిటీ యుండవని భావించుచున్నారు.

హింసా నియోజకవర్గములలో దాదాపు అన్ని స్థానములకు కాంగ్రెసుకును మహాసభకును పోటీజరుగునని అనుకొనుచున్నారు. వీటిలో ప్రదేశములయందెల్ల ఈరెండుసంస్థలకు సంఘర్షణలకు తావులేకుండ మానవలెనని హింసాసభ నాయకుడు డా॥ నరాంగ్ గారు విజ్ఞప్తి చేసియున్నాడు. ఆ వాదమును పంజాబు కాంగ్రెస్ కార్యవర్గ్ యివివరకే నిరాకరించియున్నాడు. ఐక్యతకల భారతదేశములో ఐక్యతకల పంజాబు వుండవలెనని హింసాసభ నాయకులు ఎన్నికల విజ్ఞప్తి ప్రకటించియున్నారు.

కాంగ్రెస్ ఎన్నికల ప్రచారము అధికారికంగా యింకా ప్రారంభము కాలేదు. కాని ఎన్నికలలో సాధ్యమైనన్ని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్ణయించుటచేత యీ క్రమము కాంగ్రెస్ వారి ఎన్నికల ప్రచారము తీవ్రతమమగును. కాంగ్రెస్ ఒక్క హిందూస్థానములకు మాత్రమేగాక సిక్కుస్థానములకు గూడ పోటీచేయుననియనుకొనుచున్నారు. అకాలీనాయకులు కాంగ్రెసుతో ఒడంబడిక చేసికొనక పోయినయెడల అకాలీలకు జాతీయవాదులకు సిక్కులకు చీలిక తప్పదని అనుకొనుచున్నారు.

ఇంతవరకు జాతీయవాదులను మహమ్మదీయుల విషయమై పంజాబులో యేమియు వినవచ్చుటలేదు. కాని లీగుకు వ్యతిరేకంగా కొన్నిస్థానములకు మహమ్మదీయ స్థానములకు ఆభ్యర్థులను నిలుపబెట్టెదరని తెలియుచున్నది.

రాష్ట్రములలో వోటర్లపట్టికల సవరణ

ఎన్నికలు ఆలస్యంగా జరుగునను సూచన

(స్వకీయ విలేఖరి)

లాహోరు, సెప్టెంబరు 13: అన్ని రాష్ట్రములలోను రాష్ట్రీయ వోటర్ల పట్టికలు సవరింపబడవనిన్నీ ఈ కారణము చేత ఎన్నికలు కొంచెము ఆలస్యంగా జరుగుననిన్నీ యిక్కడికి చేరినవార్తలు సూచించుచున్నవి. రాష్ట్రములలో వోటర్ల పట్టికలను సవరించి మూడు సంవత్సరములు పైగా అగుటచేత వానిని సవరించు నిర్ణయము గావించినది తెలియుచున్నది. వోటర్ల పట్టికలు సాధారణముగా 5 సంవత్సరముల కొకసారి సవరింపబడుచున్నవి. ఇవి పాతికి కొన్నిస్థానములు బట్టివి వస్తువు వానిని సవరింపవలెనని ఉత్తరువు గావించిన ప్రస్తుత నిబంధనలు నవరించి గవర్నరు లకు అధికారము లిచ్చిరి. వోటర్ల పట్టికలను సవరించుచున్నట్లు త్వరలో విధి రాష్ట్రీయ గవర్నర్లు ప్రకటనలు గావించెదరని అనుకొనుచున్నారు.

ఐక్యతపై సిక్కుల ప్రయత్నము

లాహోరు ఎన్నికల సందర్భమున ఇతర రాజకీయ పక్షములతోను, సంస్థలతోను చేరు విషయమై సిక్కులలో అభిప్రాయ భేదములుండుటచేత సిక్కు నాయకులను మాస్టర్ తారాసింగుగారు అన్ని సిక్కు సంస్థల 'పంథ్' నొక్కటానికి సెప్టెంబరు 29 తేదీన గుజ్రన్‌వాలాలో సమావేశపరుచుచున్నారు. సిక్కు టికెట్టుపై జనరల్ ఎలెక్షనులో పోటీచేయు విషయమై సిక్కు సంఘ అభిప్రాయము తెలిసికొనుటకుగాను యీ 'పంథ్'ను సమావేశపరుచుచున్నారు. తత్సమావేశములో అందరికి ఒడంబడిక కుదిరినయెడల సిక్కు అభ్యర్థులను నిలుపు విషయము కర్తవ్యము ఒక ప్రత్యేక కమిటీకి వప్పజెప్పబడును.

వేదశాస్త్ర పరీక్షలు

భాద్రపద పూర్ణిమ మొదలు, మహాలయ అమావాస్యవరకు బెజవాడలో, స్వధర్మ స్వారాజ్యసంఘముచే ప్రచురింపబడిన పత్రిక ప్రణాళికననుసరించి వేదశాస్త్ర పరీక్షలు జరుగును. ఆశ్వయుజ శుద్ధపాడ్యమితో విద్యార్థుల్యాభ్యాసపరీక్షలుసూచి. అష్టమి నవములందు శాస్త్రార్థ ఉపన్యాసాలు. విజయదశమినాడు విద్యన్మహాసభ సత్కారాలు జరుగును. పరీక్షలకు రాదలచినవారు 21-9-45 తేదీలోగా తెలియజేయవలని, శ్రీ కాళ్ళా సూర్యనారాయణ రావుగారు వ్రాయుచున్నారు.

ఇండియాకు బర్మా బియ్యం కావాలి

కేంద్ర ఆహార సలహాసంఘ తీర్మానములు

ఢిల్లీ, సెప్టెంబరు 15: కేంద్ర ప్రభుత్వ ఆహార సలహాసంఘము నేడు ఢిల్లీలో సమావేశమై బర్మాబియ్యం ఇండియాకు జరూరుగా కావలసియున్నదని తీర్మానించింది.

భారతదేశంలో పండే పరిపంట భారతదేశానికి చాలదు. సాలీనా కనీసము 15 లక్షల టన్నుల బియ్యము భారతదేశానికి దిగుమతి కావాలి. 1946 సం॥లో భారతదేశమంగు పరిపంట చాలా తక్కువగా పండేటట్లుగా ఉంది. కనుక వచ్చేసంవత్సరం క్షామపరిస్థితులు ఏర్పడగలవు కాబట్టి ఇండియాకు పైజెప్పిన బియ్యము సప్లయి చేయుటకు ఏర్పాట్లు చేయవలెను.

పండిత కుంజ్రూగారు యీ తీర్మానమును ప్రతిపాదిస్తు యిలా చెప్పారు. ఇండియా యీశాన్య ప్రాంతంలో పరిపంట యీ యేడు జెడిపోయే సూచనలు కన్పించుచున్నవి.

ఇండియాలో యంత్రాలలో తయారయ్యే ఆహారధాన్యములను తయారు చేయుటకు ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయవలెనని తీర్మానింపబడెను.

ఇండియాలో అమోనియం సల్ఫేటు ఎరువు ఫ్యాక్టరీ 1947 సంవత్సరాంతానకు ఏర్పాటు చేయబడెను. 1944 సం॥లో ఆర్డరు చేయబడిన ట్రాక్టర్లు ఇటీవల ఇండియాకు చేరినవి. 1945 సం॥లో ఆర్డరుచేయబడిన 370 ట్రాక్టర్లు 1946 సం॥లలో సప్లయి అగును. అధికాహారోత్పత్తి ఉద్యమము మూలంగా 70 లక్షల యకరాలు ఎక్కువగా పరిపంట సాగు క్రిందకు వచ్చెను. 32½ లక్షల యకరాలు అధికముగా గోధుమ సాగు క్రిందకు వచ్చెను.

అధికాహారోత్పత్తి ఉద్యమ శాఖ 1947 సం॥ వరకు అమలులో నుండుటకు కాంక్షను చేయబడెను. కాని యింకా మరి కొంత కాలం అదిఉండాలి. ధాన్యాలకు ధరలు నిర్ణయించడానికి ఒక్క స్కీము తయారుచేయబడుచున్నవి. ఈ స్కీము సమర్థంగా పనిచేయగలదు. ధాన్యవ్యాపారానికి కో ఆపరేటివు సంస్థల సహాయము చాలా కావాలి ఒక తీర్మానం చేయబడెను.

హైదరాబాదులో బియ్యం లోటు

అక్బరాలీఖాన్ అభిప్రాయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16: హైదరాబాదులో బియ్యం సప్లయి అసంతృప్తికరంగా ఉందనీ లోటును భర్తీచేయటానికి బయటనుండి చాలా బియ్యం దిగుమతి కావలసియుండుననీ అఖిల భారత ఆహార సలహాసంఘ సమావేశానికి హైదరాబాదు ప్రతినిధిగా వచ్చిన అక్బరాలీఖాన్ గారు అసోసియేటెడ్ ప్రెస్ ప్రతినిధితో సంప్రతింపులలో చెప్పారు. యుద్ధానికి పూర్వం హైదరాబాదుకు కావలసిన బియ్యంలో మూడింట రెండు పాళ్లు బయట నుండి రప్పింపబడుచుండెననీ, అధికాహారోత్పత్తి ప్రచారంవల్ల యిపుడు సగంపాలు మాత్రమే దిగుమతి కావలసియుండుననీ, బర్మానుండి బియ్యము, యితర దేశాలనుండి గోధుమలు భారతదేశానికి రావడం ప్రారంభిస్తేనే హైదరాబాదులోనే గాక దేశమంతటా ఆహారస్థితి యథాస్థితికి రాగలదనీ ఆయన అన్నారు. అ. ప్రె.

'బోసు మరణించే ఉండవచ్చు'

భారత యుద్ధఖైదీ కథనం

సింగపూరు, సెప్టెంబర్ 17: "బ్రిటిషు ప్రభుత్వాన్ని కూలగొట్టి, భారతదేశాన్ని బాపి, స్వరాజ్యాన్ని సాధించటానికి హిందూస్థాన్ నేషనల్ ఆర్మీలో చేరవలసిందిగా మాకు ఉపదేశమూ, పాయంత్రము ఆర్మీఆఫీసర్లు ఉపన్యాసాలు ఇస్తూ ఉండేవారు. దానికి బోసు నేతాధిపతి అని మాకు తెలుసు. నేనలో చేరేసంగతుకు 8 గుర్రాన్ని కాల్చి పారేశారు. నా కళ్లారా మటుకు బోసును యెన్నడూ చూడలేదు. అతడు మరణించాడనే వార్త ఈమధ్యనే విన్నాను. అది వాస్తవమే కావచ్చునని మేము అనుకున్నాము" అని సింగపూరులో 8½ ఏండ్లుగా జపాన్ యుద్ధఖైదీగా ఉన్న సుహాన్‌సింగ్ అనే అతడు విమోచనానంతరం నిన్న మద్రాసులో ఓడమీదికి దిగిన తర్వాత ఆంధ్రపత్రిక ప్రతినిధి అడగా చెప్పాడు.

మా ప్రతినిధి ప్రశ్నలకు అతను ఇంకా ఇట్లా చెప్పాడు-మాది నేపాల్. సైన్యంలో చేరి, మా దేశంవాసి 5 ఏండ్లు అయింది. సైన్యంలో చేరటంతోనే జేంటూన్ తర్ఫీదు అయ్యాక మలయాకు వెళ్లాం. యుద్ధం సుంచు అక్కడ ఉన్నాం. సింగపూరు పడిపోయేనాటికి అక్కడ చిక్కపడి జపాను వారిచేతులో యుద్ధఖైదీలుగా పట్టుపడ్డాం. మా క్యాంపులో 4 వేలు పైగా ఖైదీలుండేవారు. అందులో అన్ని రాష్ట్రాలవారు ఉన్నారు. ఇట్లాంటి క్యాంపులు 4, 5 అక్కడక్కడ ఉండి ఉంటాయి. మాకు నిత్యమూ 7 ఔన్సుల అన్నం, కొద్ది ఆకుకూర ఇచ్చేవారు. స్నానానికి నెలకొకసారి వాచిపోయేవాం. పక్క ఎరగం. ఏదో ఒక కంబళీ ఇచ్చారు. చొక్కా ఇవ్వలేదు. మా చేత ఏరోడ్రోములు, రోడ్లు వేయించారు. రోగం వస్తే ఎర్రమందు తప్ప వేరే మందులేదు. రోగాల వల్ల 400 మంది చచ్చిపోయారు. ముందు జర్మనీకి తీసుకొన్నారని విన్నాం. తర్వాత బ్రిందటి నెల 17 వ తేదీన జపాను శరణాగతి వార్త వచ్చింది. మా కంటే గతమున ఖైదీలుగా వచ్చిన మా క్యాంపులోని వారిని పరిపరమను కొని సంఘంగా తిరిగి వెళ్లారు. 9 నెలకు ఎక్కాం. మా ఓడలో 655 మంది సర్వాలు వచ్చారు. దేశం వచ్చామనే ఆనందం మన ప్రజలలో పట్టలేనంత సంతోషం కనుపడుచున్నది. మా కింతకు మా పెళ్లికాలేదు. తప్పక చేసుకుంటాను."

సింగపూరు నుంచి ఆసుపత్రి నావ

సింగపూరు, సెప్టెంబరు 17: "రోగోలు అనే ఆసుపత్రి నావ సింగపూరులో సెప్టెంబరు 9 వ బయలుదేరి నిన్న మదరాసు హార్బరుకుచేరింది. దాదాపు 200 మంది లేవలేని స్థితిలో ఉన్నారు. 200 మంది లేచి తిరిగటం మాత్రం తిరుగుచున్నారు. ఇందులో సైన్యవారూ, సివిలియనులు ఉన్నారు. ఇందులో 7 గురు దక్షిణాదివారు. వీళ్లంతా తింపిచాలక, మలేరియా, విరోచనాలు, పిచ్చి, పాండురోగం మున్నగు వ్యాధులతో ఉన్నారు. వీరిని ఆసుపత్రులకు చేర్చారు.

యూసాగారిగతి యేమిటి?

(సుమ్మిజిదలసు బ్బారావు)

మాజీ బర్మా ప్రధాని యూసాగారిని యుద్ధాపూర్వము బ్రిటిషు ప్రభుత్వము బంధించినది. అప్పటినుంచి అతని సంగతి యేమీ తెలియనచ్చినట్లు తోచదు. ఇప్పుడు యుద్ధమంతా సుదూరమైనందున యూసాగారిని విడుదలచేయడానికి యింకా అదను రాలేదంటారా? కనీసము అతడిప్పుడెన్నటనున్నాడో, యేమిచేయుచున్నాడో, అతనిగూర్చి తమ ఆలోచనలేమిటో ప్రపంచానికి స్పష్టీకరించడం బ్రిటిషు ప్రభుత్వంవారి బాధ్యత అయియున్నది.

ఇది ప్రకటన. ప్రాస్పెక్టసు కాదు.

ప్రాస్పెక్టసు ప్రకటనము దరఖాస్తు ఫారములును కంపెనీ రిజిస్ట్రర్డు ఆఫీసువద్దను, కంపెనీవారి బ్రోకర్లవద్దను, 310, 311 లింగిచెట్టివీధిలో కంపెనీవారి అండర్ రైటర్సును మెస్సర్స్ వి. యస్. కృష్ణస్వామి అండు కంపెనీవద్దను, 308, 309 లింగిచెట్టివీధిలో హిందూస్థాన్ కార్పొరేషనువద్దను, ఆగాఖాన్ బిల్డింగు, దలాల్‌వీధి, ఫోర్టు-బొంబాయిలో ఓరియంటల్ ఇండస్ట్రియల్ ఇన్‌వెస్టుమెంటు కార్పొరేషను లిమిటెడ్‌వద్దను, కంపెనీ బ్యాంకర్లవద్దను దొరకును.

మూలధనమునందు ఎంతమొత్తము ప్రభుత్వమువారి అభిప్రాయములోభవిష్యత్తున అనిశ్చితమగు నొక తేదీవరకు క్రమముగా ఖర్చుపెట్ట వీలుకాదో అంతమొత్తము, నిర్ణయింపబడిన సెక్యూరిటీలలో పెట్టుబడిచేసి యుంచవలెననియు, అట్టిమొత్తము విడుదలకై దరఖాస్తు చేసినపుడు, అందుకు సంబంధించిన ఖర్చులు, ఆ సమయమున అమలులోనుండు ఏ కంట్రోలు, లేదా, నిబంధనలకు అనుగుణమగు పనులకు, చేయుటకు సమయము వచ్చినదని కేంద్రప్రభుత్వము (స్వదేశ సంస్థానములకు వేటికైన సంబంధ ముండినచో క్రౌన్ రిప్రజెంటేటివుతో సంప్రదించి) తృప్తిపడునంతవరకును, విడుదల చేయబడవు మరియు ఈ మూలధనపు ఇన్యూకు కేంద్రప్రభుత్వపు అనుమతి పొందబడియున్నది. ఈ అంగీకారమెక్కడంటలో, యే స్కీములయొక్క ఆర్థిక సౌష్టవముతోగాని, వాటినినుంచి చేసిన యే స్టేటుమెంటులయొక్కయు, వెల్లడించిన యే అభిప్రాయములయొక్కయు యథార్థతకుగాని, యిండియా గవర్నమెంటువారు యెట్టి బాధ్యతయు తీసికొనుటలేదని స్పష్టముగా తెలిసికొనవలసియున్నది.

ప్రాస్పెక్టసు ప్రతియొకటి మద్రాసు జాయింటు స్టాకు కంపెనీల రిజిస్ట్రారుగారివద్ద దాఖలుచేయబడినది.

చందాల లిస్టు 1945-వ సం॥ సెప్టెంబరు 18-వ తేదీన తెరువబడి డైరెక్టర్ల అభిప్రాయానుసారము, 1945-వ సం॥ సెప్టెంబరు 21-వ తేదీలోపున మాత్రము కాకుండ, ముగింపబడును.

ఇప్పుడు జారీచేయబడుచున్న షేర్లలో వ్యవహరించ అనుమతికై బొంబాయి, కలకత్తా, మద్రాసు స్టాకు ఎక్స్ఛేంజి కమిటీలకు తగు వ్యవధిలో దరఖాస్తు చేయబడును.

రేడియో అండ్ ఎలెక్ట్రికల్స్ లిమిటెడ్.

(1913 వ సం॥ పు ఇండియన్ కంపెనీలచట్టముక్రింద స్థాపింపబడినది)

అనుమతిపొందిన మూలధనము రు. 50,00,000 లు : : జారీచేయబడిన మూలధనము రు. 20,00,000 లు

(షేరు 1 కి రు. 10 ల చొప్పున 2,00,000 షేర్లుగా విభజింపబడినది.)

ఉద్దేశింపబడిన ఈ ఇన్యూలో మెమొరాండము సంతకముచేయబడినవారు, మేనేజింగు ఏజంటులు వారిమిత్రులును 40,000 షేర్లకు దరఖాస్తుచేసియున్నారు ఈ షేర్లు పూర్తిగా అల్లాటు చేయబడినవి. మద్రాసు ప్రభుత్వము వారు 20,000 ల షేర్లు తీసుకొనుచున్నారు. ఇవియును పూర్తిగా అల్లాటుచేయబడును. మిగిలిన 1,40,000 షేర్లలో 40,000 ల షేర్లు మెస్సర్స్ వి. యస్. కృష్ణస్వామి అండు కంపెనీ, హిందూస్థాన్ కార్పొరేషను (స్టాపు అండు షేర్ బ్రోకర్సు, మద్రాసు) వారిచేత జాయింటుగాను 1,00,000 షేర్లు ఓరియంటల్ ఇండస్ట్రియల్ ఇన్వెస్టుమెంటు కార్పొరేషను లిమిటెడ్, బొంబాయి వారిచేతను అండర్‌రైటు చేయబడినవి. ఈ షేర్లు ప్రజ చందాకై యున్నవి. చందాధనము ఈక్రిందిరీతిని చెల్లింపబడవలసియున్నది:—

షేరు 1-కి దరఖాస్తుతో రు 5 లు
షేరు 1-కి అల్లాటుమెంటువిూద రు 5 లు

అనుమతిపొందిన మూలధనమున మిగిలిన మొత్తము సాధారణ షేర్లుగాగాని, ప్రిఫరెన్సు షేర్లుగాగాని లేదుగా గాని భవిష్యత్తున నిశ్చయించు రీతిని జారీచేయబడవచ్చును.

డైరెక్టరులు:

ది ఆనరబుల్ సర్ శాంతిదాసు అస్కురన్ (కౌన్సిల్ ఆఫ్ స్టేటు సభ్యులు) (అధ్యక్షులు), బ్యాంకరు, మిల్లు యజమాని, మహేంద్ర భవన్. నేపియన్ సీ రోడ్డు, బొంబాయి. డైరెక్టరు: ది కోహినూర్ మిల్సు లిమిటెడ్, బొంబాయి. ది న్యూ గ్రేట్ స్పిన్నింగు అండు వీవింగ్ కంపెనీ లిమిటెడ్, బొంబాయి. ది సింప్లెక్సు మిల్సు లిమిటెడ్, బొంబాయి. ది ఇండియా స్టీం నావిగేషన్ కంపెనీ లిమిటెడ్, బొంబాయి. ది ఓరియంటల్ ఇండస్ట్రియల్ ఇన్‌వెస్టుమెంటు కార్పొరేషన్ లిమిటెడ్, బొంబాయి, వగైరా.

సర్ రుస్తుం పెస్టన్‌జీ మసాని, మర్చంటు & బ్యాంకరు, 65-యఫ్. నేపియన్ సీ రోడ్డు, బొంబాయి. ఉపాధ్యక్షులు: స్థానికబోర్డు, రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా (బొంబాయి సర్కిలు); డైరెక్టరు: ది ఓరియంటల్ గవర్నమెంటు సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ స్టేషనరీ కంపెనీ లిమిటెడ్, బొంబాయి. ది ఆనంద ఎలెక్ట్రిక్ మర్మయి కంపెనీ లిమిటెడ్, బొంబాయి. ది ఓరియంటల్ ఇండస్ట్రియల్ ఇన్‌వెస్టుమెంటు కార్పొరేషను లిమిటెడ్, బొంబాయి వగైరా.

డాక్టరు కె. వి. ఎయల్. ఆర్. యం. అలగప్ప చెట్టియారు, బార్-అట్-లా, బ్యాంకరు, మిల్లుయజమాని, "కృష్ణవిలాస్" పేపేరి, మద్రాసు. అధ్యక్షులు: జూపిటర్ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, బొంబాయి. డైరెక్టరు: అలగప్ప టెక్స్‌టైల్సు లిమిటెడ్, కొచ్చిన్. ఇండియన్ బ్యాంకు లిమిటెడ్, మద్రాసు. కెర్టిలయిజర్సు అండు కెమికల్సు (తిరువాంకూరు) లిమిటెడ్, తిరువేంద్రము వగైరా.

ది నవాబ్ జాదా ఇ. ఐ. అహ్మద్ ఖాన్, భూస్వామి, రి అహ్మదీ షిప్‌యార్డు మాసేంగ్ పార్టనరు, బొంబాయి. డైరెక్టరు: ది ఓరియంటల్ ఇండస్ట్రియల్ ఇన్‌వెస్టుమెంటు కార్పొరేషను లిమిటెడ్, బొంబాయి వగైరా.

శ్రీ కె. యు. అద్వాని, స్టాక్ అండ్ షేర్ బ్రోకరు, 52. ఆగాఖాన్ బిల్డింగ్సు. దలాల్ వీధి, ఫోర్టు, బొంబాయి. డైరెక్టరు: ది ఓరియంటల్ ఇండస్ట్రియల్ ఇన్‌వెస్టుమెంటు కార్పొరేషను లిమిటెడ్, బొంబాయి. మెర్కాంటైల్ రబ్బర్సు లిమిటెడ్, మద్రాసు. కొత్తనాడ్ ప్లాంటేషన్సు లిమిటెడ్, మద్రాసు. కె. యు. అద్వాని లిమిటెడ్, బొంబాయి.

ప్రభుత్వపు డైరెక్టరు: మద్రాసు ప్రభుత్వపు ప్రతినిధి, శ్రీ వి. యస్. కృష్ణస్వామి, యం. ఏ., బి. యల్. స్టాంపు అండు షేర్ బ్రోకరు, లింగిచెట్టి వీధి, మద్రాసు. డైరెక్టరు: కొడారి ప్లాంటేషన్సు కంపెనీ లిమిటెడ్, వాల్‌గార్డు ప్రావిడెంటు ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్ వగైరా.

శ్రీ ఎ. వి. థామస్, మర్చంటు, బీచ్ రోడ్, అలప్పై. డైరెక్టరు: ఏ. వి. థామస్ అండు కంపెనీ (ఇండియా) లిమిటెడ్, మద్రాసు. బ్రంటన్ అండు కంపెనీ ఇంజనీర్సు, లిమిటెడ్, కొచ్చిన్, పృథ్వి ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, మద్రాసు. నీలమలై టీ అండు కాఫీ ఎస్టేట్సు లిమిటెడ్, కోయంబత్తూరు వగైరా.

శ్రీ పాలోస్ మాథెన్- (ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు) మర్చంటు, "ఆంథిల్" కెట్‌పట్, మద్రాసు. మాసేజింగు డైరెక్టరు: కెన్ కెన్నెట్ అండ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్. అధ్యక్షులు: కొచ్చిన్ ట్రాన్స్‌పోర్టు లిమిటెడ్ వగైరా.

బ్యాంకర్లు:

ది మర్కంటైల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు & బ్రాంచీలు.	
ది యునైటెడ్ కమర్షియల్ బ్యాంకు లిమిటెడ్,	డిటో
ది ఇండియన్ బ్యాంకు లిమిటెడ్,	డిటో
ది కెనరా బ్యాంకు లిమిటెడ్,	డిటో
ది ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు లిమిటెడ్,	డిటో
ది భారత్ బ్యాంకు లిమిటెడ్,	డిటో
ది పలై సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్,	డిటో

బ్రోకర్లు:

మెస్సర్సు కె. యు. అద్వాని, 52, ఆగాఖాన్ బిల్డింగు, దలాల్ వీధి, ఫోర్టు-బొంబాయి. మెస్సర్సు వి. యస్. కృష్ణస్వామి అండు కంపెనీ, లింగిచెట్టివీధి, మద్రాసు. ది హిందూస్థాన్ కార్పొరేషను, లింగిచెట్టివీధి, మద్రాసు.

లీగల్ అడ్వయిజరు:

శ్రీ ఆర్. నరసింహాచారియర్, బి. ఎ., బి. యల్., అడ్వొకేటు, 5, డాక్టరు రంగాచారి రోడ్డు, మైలాపూర్, మద్రాసు.

ఆడిటర్లు:

మెస్సర్సు కారిగర్ అండు సూరి, రిజిస్టర్డు అకౌంటంట్సు, వాలియన్ వీధి, మద్రాసు. మెస్సర్సు శంకరన్ అండు రామన్. ఆడిటర్సు, కేవనల్ ఇన్సూరెన్సు బిల్డింగ్సు, మద్రాసు.

హౌసేజింగు ఏజంట్లు:

ఎ. వి. థామస్ అండు కంపెనీ (ఇండియా) లిమిటెడ్, నెం. 8, సుంకురామచెట్టివీధి, జి. టి. మద్రాసు.

రిజిస్టర్డు ఆఫీసు:

నెం. 8, సుంకురామచెట్టివీధి, జి. టి. మద్రాసు.

ఉద్దేశ్యములు

ఎక్కువ మేరకుగా మెమొరాండం ఆఫ్ అసోసియేషనులో పేర్కొనబడిన ఉద్దేశ్యములతోను, ప్రత్యేకముగ అన్నిరకముల ఎలెక్ట్రికల్ సామగ్రిని, ముఖ్యముగా రేడియోలను, రిప్రిజిరేటరులను, ఫ్రిజిడ్ హీటర్సు, గడ్డ ఎలెక్ట్రిక్ మోటార్సు, రబ్బరుకేబుళ్లను, వస్త్రాలను, వ్యాపారముచేయుటకును ఈ కంపెనీ ఏర్పరుపబడినది. మద్రాసు ప్రభుత్వపు విద్యుచ్ఛక్తి వృద్ధి స్కీములు నలితేనుగా గల పెద్ద చందాదారులలో ఎలెక్ట్రికల్ సామగ్రుల మార్కెటు దక్షిణ ఇండియాలో అతి శీఘ్రముగ విస్తరించినది. రాబోయే రాబోవు సంవత్సరములలో మిక్కిలి అనుకూలమగు ఫలములు ఇవ్వగల ఎక్కువ కాలమలని నమ్మకముగా తలచవచ్చును.

మద్రాసు ప్రభుత్వము

మద్రాసు ప్రభుత్వము ఈ నూతన పరిశ్రమపట్ల సక్తి కన బరచినారనియు, ఈ ప్రవృత్తిని కార్యరూపమున నిరూపించినారనియు డైరెక్టరులు తెలుప సంతోషించుచున్నారు. 1945 వ సం॥ జులై 17 వ తేదీ జి. ఓ. యం. ల నెం. 2786 లో మద్రాసు ప్రభుత్వమువారు దయతో తమ వలన ఈ కంపెనీ మూలధనమునందు 20,000 ల షేర్లచందా మంజూరుచేసియున్నారు.

ఈ క్రొత్త పరిశ్రమను నడుపుటలో ప్రభుత్వ సహకారము నిరంతరము తప్పక లభింపజేయు నుద్దేశముతో మద్రాసు ప్రభుత్వము తమ అధికారులలో నొకరిని కంపెనీ డైరెక్టర్ల బోర్డుకు సభ్యులుగకూడ నియమించెదరు.

అనుకూలస్థితి

రేడియో సామానులను తయారుచేయువారిలో బ్రిటిషులో పెద్దదైన ఫిరమయొక్క సహకారమును డైరెక్టరులు సంపాదింపగలిగినారు. వారు ఈ కంపెనికి కావలసిన టెక్నికల్ సలహాను సహాయమును ఇచ్చుట కంగీకరించియున్నారు. వారు తెల్పిన ప్రకారము కంపెనీ తరఫున మానేజింగ్ ఏజంట్లు కావలసిన సామానులయొక్క మొదటికన్‌సైన్‌మెంటుకు ఆర్డర్లు వారికి ఇచ్చియున్నారు. వీటి డెలివరీ 1945 నవంబరు నుంచి ఆరంభము కానున్నది. ఈ విధముగా కంపెనీ మిక్కిలి అనతికాలములోనే ఉత్పత్తి వారంభించి అందుకూలంగా ప్రస్తుతము అనుకూలమగునున్న మార్కెటు పరిస్థితులను పూర్తిగ ప్రయోజనపరచుకొనగలుగు స్థితిలోనున్నది. ఈ పరిస్థితిలో కంపెనీ సామానుల ఉత్పత్తి, మార్కెటింగు అనుకూలంగా ఆరంభమై ఈ విధముగా సౌష్టవమైన పునాది నేర్పరచ నవకాశము కలుగుచున్నది.

మరియు పైన తెల్పిన రేడియో యంత్రసామానుల ఉత్పత్తికాక్కడ కంపెనీకి కావలసిన వివిధమగు సెట్లను డిజైనుచేయవలసినదిగా కోరగా వారు ఈ క్రింది విధముగా వ్రాసియున్నారు:—

"ఈ ఛేన్‌సను (5-ట్యూబు A. C. - D. C. మాడల్) రూపొందు చేయుటకు మేము చాల నెలలుగా మిక్కిలి శ్రమపడి పనిచేయుచున్నాము. ప్రతిభాశాలురగు కొంతమంది ఇంజనీర్లబృందమునకును, ఇండియాలో నెక్కడ గల పరిస్థితులకు వాకలింపుచేసికొనిన ఒక ఇంజనీరు యొక్క ప్రయత్నములకు ఫలితమైయున్నాము. ఇండియన్ మార్కెటుకొరకు ప్రత్యేకముగా డిజైను చేయబడిన మొదటి బ్రిటిషు రేడియో ఇది యని మేము నమ్మియున్నాము రిసెప్షను, పనిచేయుట, వగైరాలలో ఇప్పటివున్న ఏ మాదిరి రేడియోకన్న నిది మిన్నయని మేము మిక్కిలి విశ్వసించుచున్నాము."

1946 మార్చి నాటికి ఈ పైనపేర్కొన్న సెట్లను, పెద్దసంఖ్యలో మార్కెటుకు తీసికొని రావచ్చునని ఈ కంపెనీ ఆశించుచున్నది.

సామానులన్నిటిని కలిపి ఇక్కడ మేము నిల్కడగల ఒక నమూనా మాకు మిక్కిలి ప్రోత్సాహకరమగు ఫలితములనిచ్చినది. మద్రాసు ప్రభుత్వపు రేడియో ఇంజనీరుచే ఇవ్వబడిన టెస్టు రిపోర్టు ఇట్లున్నది:

"1-6-1945 వ తేదీ మీ ఉత్తరము సందర్భమున 5-వాల్వుల (మాడల్ నెం.) ఎ. సి. మెయిన్సు సెట్టుయొక్క ఒక విశదమగు రిపోర్టు, టెస్టు జేయు సర్టిఫికేటుతో ఫలితమిచ్చి ఇందతో పంపుచున్నాము. ముగ్ధమగుచున్న ఈ సెట్టు యొక్క గ్రహణశక్తి (SENSITIVITY) యును, ఎన్నికకు (SELECTIVITY) అనుచు ఏవిధమైన సెట్టుతోనయినను అనుకూలముగ పరిపోల్చునున్నదను నాకు కనబడుచున్నది. ఈ సెట్టు ఒక కుటుంబపు సెట్టు క్రింద ఉపయోగించుటకు పూర్వకాలముగ సరిపోవును. డిజైను సులభమైనది, 230 వి సింగిల్ ఫేజు ఎ. సి. మెయిన్సుపంపి ఉపయోగింపవచ్చును."

కుంపటి నోటీసు

ఇండియా గవర్నమెంటు,
సప్లయి డిపార్టుమెంటు
కంట్రోలర్ ఆఫ్ సప్లయిస్ (డిస్పోజల్సు)
ఆఫీసు, "వర్కింగ్ హౌస్" గ్రాంట్‌రోడ్,
పెబ్బుల్ యస్టేట్, బొంబాయి.
1945 సెప్టెంబరు 6 వ తేది.

బొంబాయి, మద్రాసు రాష్ట్రముల

లోను, సెంట్రల్ ప్రావిన్సెస్, సెంట్రల్ ఇండియా సంస్థానములలోను మిగిలిన అన్ని రాష్ట్రములలోను లంకు నిలవవుండే పనికిరాని గ్లాసులు, రంగు లేనివి, రంగువి, కలగలుపువి, భారీమొత్తములలో 1945 అక్టోబరు 1వ తేదీలగాయితు ఆరుమాసములవరకు రేటుకంట్రాక్టరు ఆయా స్థలములవద్ద కొని, తీసికొనివీలువుపక మెండర్లు కోరబడుచున్నవి.

2. నాణ్యములోను మొత్తములోను దేనిమాత్రము గ్యారంటీ లేకుండ సామానులు అమ్మబడును. T17 కాంట్రాక్టులో విధించిన షరతులకంటే అమ్మకము జరుగును. (కాంట్రాక్టుకాపీ, బొంబాయి, క్వీన్సురోడులోని, నవ్వన్ మెంటు ప్రింటింగు ఆండ్ స్టేషనరీ సూపరింటెండెంటుగారివద్దనుండి తెప్పించుకొనవచ్చును.) రేటు కంట్రాక్టు కాంట్రాక్టులో తెలిపిన మొత్తమునకు తక్కువలు చేసినవుత్తేళ్లు అమ్మబడుచుండును. స్టోరుల ఖరీదు వంటనే వెల్లించి పక్షమురోజులలో వెలికి తీసికొనవలెను. రవాణా సౌకర్యములు, రైల్వేవాగనులు మొదలైనవి సేకరించేవిషయములో యేమాత్రము సహాయము చేయబడదు.

3. రంగులేనివి, రంగువి, కలగలుపులోనివి ఒక్కొక్కరకము ఆయాస్థలములవద్దనున్ను 1 కి తీసికొనుటకు తెలియపరచుచు ఆఫరులు పెండరుదారు స్వంతఫారములో తెలియపరిచి, సీలుకవరుమీద "Tender No. CS/SYD/600" అని వ్రాసి యీ ఆఫీసుకు 27-9-1945 తేదీ సా॥ 4 గం॥లకు మించకుండ చేరునట్లు పంపవలెను. "రివ్యూ డిపాజిట్సు" కాతా క్రింద, బొంబాయి కంట్రోలర్ ఆఫ్ సప్లయిస్ (డిస్పోజల్సు) చేరి, యింపీరియల్ లేదా రిజర్వుబ్యాంకు ఆఫ్ యిండియాలో ధరావతు మొత్తము రు 600/-లు చెల్లించి సదరు రశీదును పెండరుతో జతపరిచి పంపవలెను. గెలుపొందని పెండరు దారులకు డిపాజిటు వాపసుచేయబడును.

4. ఆఫరులు అంగీకారముకొరకు 1945 అక్టోబరు 25 వరకు నిలిపి యుంచబడును. బొంబాయి, సూరత్, హాజీబందరులోని పోర్టు కాల్వేజి డిపోయందు సామానుల కాంపిల్సు పరీక్షించుకొనవచ్చును.

5. అందిన ఆఫరులలో అన్నిటినిగాని, యే భాగముగాని నిరాకరించుటకు యీ ఆఫీసుకు అధికారము కలదు.

ప్రకటన

గుంటూరు మ్యునిసిపాలిటి

ఇందుమూలమున తెలియ జేయడ

మేమనగా, 16-6-1945 తేది గల సెం 1332 యల్. ఎ. రు గవర్నమెంటు ఉత్తర్వులో యిచ్చిన సలహా ననుసరించి, ఈ తేది వరకు సవరణ కాబడిన 1920 సం॥ సెం 5 రు డిస్ట్రిక్టు మ్యునిసిపాలిటీస్ ఆక్టుయొక్క 78-వ సెక్షన్‌క్రింద గుంటూరుమ్యునిసిపల్ కౌన్సిలు వారు 7-9-45 తేది గల సెం 23 రు తీర్మానం ప్రకారం మ్యునిసిపలు ఆక్టు క్రింద మరి యే యితర చట్టము క్రిందను గాని మినహాయింపబడినవి తప్ప యీ మ్యునిసిపాలిటీలో ఉంచబడిన యీ క్రింద ఉదహరింపబడిన వాహనములు, జంతువులు, బండ్లమీద యీ క్రింద వివరించిన రిపైజ్జు రేట్లప్రకారం ది1-4-1946 తేది లగాయతు గుంటూరు మ్యునిసిపల్ కౌన్సిలువారు పన్ను వసూలు చేయుచునరని యిందుమూలముగా ప్రకటన చేయబడినది. ఆ రేట్లప్రకారం పన్ను వసూలుచేయుటకు ఏమైన ఆటంకములున్నయెడల అవి యీ ప్రకటన జిల్లా గెజెటులో ప్రచురింపబడిన నెలరోజులలోగా దాఖలు కాబడునయెడల కౌన్సిలువారిచే విచారింపబడును. సదరు నెలరోజుల తరువాత దాఖలు కాబడు ఆక్షేపణలు విచారింపబడవు.

వాహనములు, జంతువులు, బండ్లయొక్క వివరములు	అర్హ సంవత్సరపు పన్ను మొ. అ. పై.
1. ఒకటి లేక ఎక్కువ జంతువులు లాగుటకు నిర్మింపబడిన నాల్గు చక్రముల బండి	10-0-0
2. ఒకటి లేక ఎక్కువ జంతువులచే లాగబడుటకు నిర్మింపబడిన రెండు చక్రములబండి	5-0-0
3. బైసికిలు లేక ట్రైసికిలు	2-0-0
4. పసిపిల్లవాని పెరాంబులేటరు లేక త్రోపుబండి కానటువంటి యితరమగు బండి	3-0-0
5. ఏనుగు	12-0-0
6. ఒంటె	6-0-0
7. 12 జెత్తలకు తక్కువుండిని గుర్రము లేక కంచరగాడిద	6-0-0
8. 12 జెత్తలకు లోపువుండు గుర్రము లేక కంచరగాడిద	2-0-0
9. ఆబోతు లేక ఎద్దు	1-0-0
10. దున్నపోతు	1-0-0
11. పుర్రె	0-8-0

మునిసిపల్ ఆఫీసు, గుంటూరు.
ది 12-9-45

(సం) సంజీవతల్లూరు,
కమీషనరు.

ఎన్నికల్లో కాంగ్రెస్‌నే బలపరచండి

ఆంధ్రకాంగ్రెస్‌నాయకుల ఉద్బోధ

శ్రీప్రకాశం, రంగాగార్ల ఆంధ్రదేశపర్యటనము

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు టంగుటూరు ప్రకాశంగారు సుంటూరుజిల్లా సంచారం పట్నాగ్రామ ప్రజలలో గొప్ప ఉత్సాహం కలిగించినదని గుంటూరుజిల్లా కాంగ్రెసుసంఘాధ్యక్షులు మంతెన వేంకటరాజుగారు యిలా తెలుపుచున్నారు:

పట్నాలలోను, నగరాలలోను పెద్ద పెద్ద ఊరేగింపులు జరిగినవి. కొన్నిచోట్ల 75 జతల ఎడ్లుగట్టిన బండ్లతో ఊరేగించారు. ప్రతిచోట వేలకొద్దిజనం వారి సందేశాన్ని వినవచ్చారు. ముప్పదినలుబది వేలకాకా జనం సభలకు వచ్చారంటే అతిశయోక్తికాదు. స్వాగతపత్రాలతో సాటు సమర్పించిన కాన్కలు రు 20,000 లు దాటినవి. తాలూకా, పట్టణసంఘాలవారిని, యితరులను అందరికీ వారివారి పదవులకు అభినందిస్తున్నాను. మా ఆహ్వాన మంగీకరించి జిల్లాలో సంచారంచేసిన శ్రీ ప్రకాశంగారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

పర్యటన వివరాలు

మునిపల్లె

గ్రామ సంఘంవారు స్వాగతం ఇచ్చి ప్రకాశంగారికి రు 65 లు సమర్పించారు.

మంచాల్ల

శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు మంతెన వెంకటరాజు, నన్నపనేని వెంకటరావుగారలు మున్నగువారితో వచ్చారు. పౌరసంఘంవారు స్వాగతం ఇచ్చారు. రు 116 లు సమర్పించారు. రెడ్డి యూనాగులు పంతులుగారికి స్వాగతంయిచ్చి ఒక రూపాయి సమర్పించారు. సి. టి. ఆక్టు వలని బాధలను చెప్పుకొన్నారు. మాకు కూడా ఓటింగ్ హక్కుకావాలని ప్రకాశంగారిని కోరారు. కాంగ్రెసు ప్రభుత్వం వస్తే అందరికీ ఓటింగ్ హక్కువస్తుందని, సి. టి. ఆక్టు రద్దుచేసి, అందరివలె చూడబడుదురని ప్రకాశంగారు చెప్పారు.

బాపట్ల

శ్రీ టంగుటూరి ప్రకాశంగారు విచ్చేసి నప్పుడు జమ్ముహాలెం పౌరులతరపున శ్రీ పువ్వాడ బసవయ్యగారు రు 116 లు, బాపట్లబార్ ఎసోసియేషన్ వారు రు 500 లు వర్కర్ సంఘంవారు రు 250 లు విద్యార్థి కాంగ్రెస్ వారు రు 116 లు స్లీపరుసుపాస్థాల సంఘమువారు రు 116 లు గొట్టిముక్కల రామకృష్ణయ్యగారు రు 50 లు సమర్పించారు.

పేరాల

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ టంగుటూరి ప్రకాశంగారు ఈ 12 న విచ్చేశారు. పెద్ద సభజరిగింది. జిల్లా చేనేత పారిశ్రామిక సంఘం వారు స్వాగతం, రు 116 లు, పట్టణ చేనేత సంఘం రు 75 లు, చేనేత యువజనసంఘం రు 116 లు, సర్వమిత్ర వ్యాయామసంఘం రు 27 లు, గౌరీశంకర వ్యాయామసంఘం రు 11 లు సమర్పించారు.

కారంచేడు

ప్రకాశంగారు ఈ 12 న వచ్చారు. వారికి ఘనంగా ఊరేగించారు. గ్రామంతరపున, పంచాయతీబోర్డు తరపున స్వాగతపత్రాలనూ రు 601 లనూ సమర్పించారు. బంగర్లమూడి లక్ష్మీనారాయణ చౌదరిగారి యింట ప్రకాశంగారికి అల్పాహార విందుచేశారు.

వేటపాలెం

ఈ 12 రాత్రి శ్రీ టంగుటూరు ప్రకాశంగారు వచ్చారు. వివిధ సంఘాలవారు స్వాగత పత్రాలను ఇచ్చారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెసుకు కలగవలసిన విజయమునుగూర్చి ప్రకాశంగారు ఉపన్యసించారు. ఎస్. రామసుబ్బారావుగారు పన్నువసంఘం వసూలుచేసిన రు 440 లను ప్రకాశంగారికి సమర్పించారు. వివిధ సంఘాలు రు 60 లను సమర్పించినవి. నన్నపున్నయ్యగారు తాటివాసనుతో తయారుచేసిన చేతికర్రను ప్రకాశంగారికి ఇచ్చారు సారస్వత నికేతన నూతన భవనముకు శ్రీప్రకాశంగారు ప్రారంభోత్సవంచేశారు.

ఉప్పుగుండూరు

మంతెన వెంకటరాజుగారు మున్నగువారితో కలిసి ప్రకాశంగారు ఈ 13 న ఇక్కడికి వచ్చారు. పౌరులు పంతులుగారిని ఎదురేగించారు. వివిధ సంఘాలవారు రు 578 లను ప్రకాశంగారికి సమర్పించారు. ప్రకాశంగారు గ్రామ స్వాతంత్ర్యమును గూర్చి ఉపన్యసించారు.

చినగంజాము

ఈ 13 న ప్రకాశంగారు వచ్చిన సందర్భంలో సభజరిగింది. వివిధ సంఘాలవారు స్వాగతం చెప్పారు. పంచాయతీబోర్డు తరపున పొట్టి రాఘవనుస్తగారు రు 211 లను బొమ్మిశెట్టి సత్యనారాయణగారు ఉప్పు వర్తక సంఘం తరపున రు 116 లను సమర్పించారు. ప్రకాశంగారు ఆగష్టు తీర్మానమును గురించి మాట్లాడినారు.

ఒంగోలు

ప్రకాశంగారికి ఈ 13 న స్త్రీమహాసభ స్వాగతం ఇచ్చారు. వారిని ఊరేగించారు. 10 వేలకు పైగా ప్రజలు పాల్గొన్నారు. పురపాలక సంఘంవారు తమ భవనాన్లో స్వాగతం ఇచ్చారు. జబాబు చెబుతూ ప్రకాశంగారు, రద్దుకాని మ్యునిసిపాలిటీలలో ఇది ఒకటి అన్నారు. రాంసింగ్ బ్రదర్స్‌వారు ప్రకాశంగారికి ప్రత్యేకంగా తమ హోటలులో అల్పాహారవిందు చేశారు. వెండికప్పు సాధనలు కానుక ఇవ్వబడినవి. కాంగ్రెసు మైదానంలో సభ జరిగింది. శ్రీరామచంద్రుని వెంకటప్పగారు సభకు అధ్యక్షతవహించారు. ఆహ్వానసంఘం, తాలూకా పట్టణ కాంగ్రెసు సంఘాలు, న్యాయవాదుల సంఘాల సంఘం, కో ఆపరేటివ్ బ్యాంకు ఉద్యోగుల సంఘములు వినతి పత్రాలనూ కానుకలనూ సమర్పించాయి.

ఒంగోలు రేమనింగ్ రిపైల్ డీలర్సు సంఘం, శ్రీ పువ్వాడ సుబ్బయ్య శ్రేష్ఠి (మ్యునిసిపల్ ఉపాధ్యక్షులు), ఖద్దరు స్టోర్స్‌వారు, తాలూకా కో ఆపరేటివ్ యూనియన్‌వారు, చిరాతానారపరెడ్డిగారు కొప్పరపు సీతారామయ్యగారు, గోగినేని రాఘవులుగారు కానుకలను సమర్పించారు. నవులూరు పురుషోత్తంగారు కాంగ్రెసు భవనాన్ని నిర్మించుటానికిగాను 45 గజుల స్థలాన్ని దానంచేసి రిజిస్టరుచేసిన పత్రాన్ని తాలూకా కాంగ్రెసుసంఘం వారికి బహూకరించారు. ప్రకాశంగారు కాంగ్రెసు సంపూర్ణచరిత్ర, విశుద్ధపట్టులను వివరించారు. మొండిపట్టుదలతో ఉండకుండా కాంగ్రెసును బలపరచి స్వాతంత్ర్య సాధనకుగా ఒకతాటిమీద నడవాలి అన్నారు. పొరపాటు సరిదిద్దుకొని సక్రమమైన మార్గాన నడవటం ధీరలక్షణం అని చెప్పారు. రెవెన్యూశాఖ పరిపాలన, రాష్ట్రము మొత్తముమీద ఆదాయ వ్యయముల పట్టికలవలన నిరుపయోగము, ప్రతిగ్రామం సాలు సరి ఆదాయ వ్యయపట్టిక తయారుచేయాలి: ఇదియే నిజమైన పద్ధతి అన్నారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెసుకు వ్యతిరేకముగానిల్చే అభ్యర్థులకు "డిపాజిట్లుకూడా రావనడానికి తమ పర్యటనంలో ప్రజలు చూపిన ఉత్సాహమే తార్కాణమన్నారు. ఎన్నికల పరిమితికాలము తక్కువ, జాతీయ సున్నితులకు ప్రజలెల్లరూ అన్నివిధాలు తోడ్పడాలి అని చెప్పారు.

న్యాయవాదుల సంఘమువారు రు 750 లు సమర్పించారు. అల్పాహారవిందు చేశారు.

శ్రీ ప్రకాశంగారు ఒంగోలు తాలూకాలోని గ్రామాలు పర్యటనం చేస్తూ ఈ 14 ఉదయం వెంకటరాజుపాలెం, కొత్తపల్లి, ఒంగోలు, వెల్లంపల్లి గ్రామాలకు వెళ్లారు. చీమకుర్తి గ్రామంలో ఘనమైన స్వాగతం కానుకలూ సమర్పింపబడినవి. ఒంగోలు, తాలూకా గ్రామాలలో దాదాపు రు 3500 లు కానుకలుగా ప్రకాశంగారికి సమర్పింపబడినవి.

గూడూరు

ఈ 16 న ప్రకాశంగారు ఇక్కడికి విచ్చేశారు. పొన్నూరి వీరరాఘవరెడ్డిగారి అధ్యక్షతను సభజరిగింది. మైకా వ్యాపారస్థుల తరపున వీరరాఘవరెడ్డిగారు రు 1116 లు, తన్నీరు రమణయ్యనాయుడుగారు బజారువారితరపున రు 116 లు; గూడూరు రైతు సంఘమువారు రు 216 లు, మైకా ఎంప్లాయీస్ వారు రు 85లు, మహిళాసంఘం తరపున శ్రీమతి తిరంగనాయకమ్మగారు రు 16 లు, గునపాడు రైతు సంఘంద్వారా పుట్టారెడ్డిగారు రు 50 లు, విద్యార్థి కాంగ్రెస్‌వారు రు 25 లు, పూడి వీరరాఘవయ్యనాయుడుగారు రు 25 లు, జనపాల సుబ్బరామయ్యగారు రు 16 లు, తదితరులు రు 21 లు, మొత్తం రు 1686-8-0 లు ప్రకాశంగారికి సమర్పించారు. రాబోయే మహోద్యమానికి ప్రజలు యిప్పటినుంచే కార్యోన్ముఖులు కావాలని, ప్రకాశంగారు ప్రజలకు హెచ్చరిక చేశారు.

నాయుడుపేట

ప్రకాశంగారు ఈ 16 న మధ్యాహ్నం విచ్చేశారు. పౌరులు గ్రామోత్సవం చేశారు. సభ జరిగింది. వివిధ సంఘాలవారు రు 971 లు ప్రకాశంగారికి సమర్పించారు. జాతీయముస్లిములనే గెలిపించి స్వరాజ్యసాధనకు పాటుపడాలని ప్రకాశంగారు చెప్పారు. కాంగ్రెసుకు అందరూ ఓట్లను ఇచ్చి, గెలిపించి, మన నాయకుల వలన మనకు అనుకూలమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలి అని ప్రకాశంగారు చెప్పారు.

సుళ్లూరుపేట

ఈ 15 న ప్రకాశంగారు వచ్చారు. వాకిసర్ల వీరాస్వామిశెట్టిగారు ఆహ్వానించి అల్పాహారవిందు చేశారు. అర్ధరాత్రి పదహారుగురు సమర్పించారు. మామిడితోటలో సభ జరిగింది. అగ్రహారం రామచంద్రారెడ్డిగారు పౌరుల తరపున వినతిపత్రం సమర్పించారు. పలువురు వక్తలు రు 1111-1-1 లు సమర్పించారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెసు బలాన్ని ప్రదర్శించాలని ప్రకాశంగారు కోరారు.

రంగాగారి పర్యటనం

నరసారావుపేట

ఈ 14 న ఆచార్యరంగాగారు ఇక్కడికి వచ్చారు. కోలసన్నగారామకోటేశ్వరరావుగారి అధ్యక్షతను సభజరిగింది. యువజనకాంగ్రెసుసంఘం, విద్యార్థికాంగ్రెసు సంఘాలవారు స్వాగతపత్రాలు సమర్పించారు, 1912 లో కాంగ్రెసునాయకులను ప్రభుత్వంవారు కారాగారంలో ఉంచినప్పటినుంచీ కమ్యూనిస్టులు దేశస్వాతంత్ర్యంకోసం పాటుపడుచున్నట్లు పైకి నటించి, కాంగ్రెసులో అనేకవిధాలయిన విభేదాలను కలుగజేయుటానికి ప్రయత్నించారు. దేశానికి వారు మేలు కంటే కీడు ఎక్కువ చేశారు. అని రంగాగారు తెలిపారు.

పిడుగురాళ్లు

పి. ఆనుకేశ్వరరావుగారి అధ్యక్షతను ఈ 13 న సభజరిగింది. సభలో 116 లు ఇవ్వబడినవి.

తాటికొండ

గ్రామకాంగ్రెసువారు ఈ 11 న రంగాగారికి సన్మానం జరిపారు. సభకు కరణం సాంబయ్యగారు అధ్యక్షత వహించారు. వివిధసంఘాలవారు రు 416 లు ఇచ్చారు.

పొన్నెకల్లు

కొండ వెంకటప్పయ్యగారి అధ్యక్షతను ఈ 12 న సభజరిగింది. రంగాగారు యిస్మాల్‌ఖాన్‌గారు నేటి రాజకీయాలను గూర్చి మాట్లాడినారు.

ఉప్పలపాడు

ఊరేగింపు జరిగింది. సభ జరిగింది. పౌరులు రంగాగారికి రు 500లు ఇచ్చారు.

పెదకాకాని

యస్లోకాములుగారి అధ్యక్షతను సభ జరిగింది. రైతు కాంగ్రెసువారు రు116లు సభానంతరం శేషయ్యగారి యింటికద్ద రు 200 లు ఇచ్చారు.

క్రిష్ణాయపాలెం

గోవిందరావుగారి అధ్యక్షతను సభజరిగింది. రు 500 లు ఇవ్వబడింది.

మంగళగిరి

ప్రగడ బాలనాగుగారి అధ్యక్షతను సభ జరిగింది. చేనేతవారు 116 లు, ఇత్తిగేమన్ రైతులు రు 116 లు, యువజనులు రు 50 లు ఇచ్చారు.

ఉంగుటూరు

ఊరేగింపు జరిగింది. శ్రీ నాగయ్యగారి అధ్యక్షతను సభజరిగింది. రు 216లు ఇచ్చారు.

ముట్లూరు

ఊరేగింపు జరిగింది. శ్రీ మరియన్నగారి అధ్యక్షతను సభజరిగింది. వివిధసంఘాలు స్వాగతపత్రాలు సమర్పించారు.

రావిపాడు

ఊరేగింపు జరిగింది. సభచేశారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను బలపరచవలసిందని రంగాగారు సభలో చెప్పారు. పాతకమూరి చిన్నయ్యగారు రంగాగారి గౌరవార్థంగా విందు చేశారు. జొన్నలగడ్డ, సాతులూరు గ్రామాలలో రంగాగారు కాంగ్రెసుసందేశాన్ని గూర్చి ఉపన్యసించారు.

బ్రిటిష్ సామ్రాజ్యాధికారానికి చావుదెబ్బ

కొట్టితీరుతామని బోస్‌బోధ

కటక్, సెప్టెంబరు 17: "బ్రిటిష్‌సామ్రాజ్యాధికారాన్ని చావుదెబ్బ కొట్టడానికి మనం సిద్ధపడాలి. ఆదెబ్బ లెప్పుడు, తగులుతుంది. ఇప్పుడు నేను మీయెదుట ఉన్నది ఎంత నిజమో ఆదెబ్బ అంత నిజంగానూ తగిలితీరుతుం"దని శరచ్చంద్రబోస్‌గారు రైలుస్టేషన్‌వద్ద జోహారుచేయవచ్చిన జనాన్నుద్దేశించి చెప్పారు. కలకత్తా మెయిలు రాత్రి 8 గంటలకు వచ్చినా పెద్దసంఖ్య పోగైనది. బోస్‌గారి మెడను పూలమాలలతో నింపివేశారు. "నాయకులు వస్తారు, పోతారు. కాని రైతులు, కార్మికులు అంతంవరకు పోరాడుతారు. వారు ఆ నమ్మకం కద్దు. వాళ్లను మేల్కొలిపితే వారి నాయకులవా లెవరూ ఉండరు. త్యాగి సేవలవలన మన మిక 'క్విట్ ఏషియా'కు పాటుబడాలని బోస్‌గారు చెప్పారు.

కాంగ్రెసు కిచ్చేవోటు స్వాతంత్ర్యానికి వోటు

బి. గోపాలరెడ్డిగారి హెచ్చరిక

మద్రాసు, సెప్టెంబరు 18: మాజీ మద్రాసుమంత్రియగు బి. గోపాలరెడ్డిగారు యిలా ప్రకటించారు:

ప్రజలలో ప్రకాశలేదనుకోకుండా వోటింగు ఆర్భాటము కలుగజేసినట్లయితే, అటువంటి సంకుచిత నియోజకవర్గముద్వారా ప్రజాభిప్రాయము వ్యక్తము కాజాలదు.

ఈ పద్ధతియం జరుగనన్న ఎన్నికలలో కాంగ్రెసు తప్పనిసరిగా గెలుస్తుంది. కాంగ్రెసుకు వోటుయివ్వడం స్వాతంత్ర్యానికి వోటు ఇవ్వడమే. మన నియోజకవర్గములలో పెద్దలోపం మొదటి ఉన్నది. మతసంఘములకు వేర్వేరుగా నియోజకవర్గములు నిర్ణయించబడినవి. మహమ్మదీయపోటరుల వోట్లకొరకై హిందువులు వారి అభిమానాచరణములకై ప్రయత్నించవచ్చునట్లేయు. కాని, నిజమైన జాతీయతకు మత్యోయనకు విభేదం మాత్ర ఆటంకమై యున్నది.

ఇప్పుడు ఎక్కువమంది జనులకు వోటింగుహక్కు యివ్వబడినదని తలచుచున్నారు. కాని మద్రాసురాజధానిలో మొత్తం జనసంఖ్యలో నూటికి 14 మందికి మాత్రమే వోటింగుహక్కు కలుగజేయబడియున్నది. ఇతర రాష్ట్రాలలో ఇంకా స్వల్పాంశంగానే యున్నది, ఇవన్నీ ప్రజాభిప్రాయ వ్యక్తీకరణమునకు ఆటంకములే. అయినప్పటికీ, యీ ఆటంకములన్నింటినీ దాటి ముందుకు నడక సాగించుటకే మనము పాటుపడవలసియున్నది.

మదరాసు రేడియో

సెప్టెంబరు 20 గురువారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-30 యన్. భువనేశ్వరి. మ॥ 1-0; సా॥ 6-0 టి. ఆర్. వి. రాఘవులు (క్లారియనెట్) మ॥ 2-10; సా॥ 5-30 చావలి కృష్ణమూర్తి. మ॥ 3-0 హైస్కూలు పిల్లలకై తెలుగులో ప్రసారం. సా॥ 7-0 ఏ. ఐ. ఆర్. ఆర్కెస్ట్రా. సా॥ 7-15 రా॥ 8-30 యన్. బాలసుబ్రహ్మణ్యన్. రా॥ 8-0 తమిళనాటకం. రా॥ 10-0 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; సా॥ 7-30 తెలుగులో వార్తలు. సా॥ 7 0 స్త్రీలకు జాతీయవిద్యగూర్చి తెలుగులో శ్రీ యం. వెంకటరంగయ్య, జి. దుర్గాబాయి, కే. అప్పచూంబాల మధ్య చర్చ. సా॥ 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 టి. యన్. రామచంద్రఅయ్యర్ (వీణ) సా॥ 6-0 యం. కే. సూర్యాబాయి. రా॥ 8-0 రుక్మాంగద హరికథ (తమిళం) రా॥ 9-55 రికార్డులు.

మదరాసు ధరలు

మదరాసు, సెప్టెంబరు 18:

వేరుసెనగ; (531 పౌ॥ రా॥ 1-కి ఎక్సు పోస్తా గిడ్డంగులు) కొత్తరకం మెచినవప్పు దిటాఆకునెల 76 8-0 77-0-0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాంది 500 పౌను గంది) 1-కి చెక్కురకం స్థానికలేదు ఎక్సుమిల్లర్ (సేల్స్‌టాక్సులో నహా) రు. 166 8-0 కొబ్బరికాయనూనె 38 పౌనుగల దబ్బా 1-కి 19-12-9 కొబ్బరికాయలు (ఏలేశ్వరకం) 1100-కి 130-0-0 150-0-0 కొండోరకం కొరడాదేరి 95-0-0: 105-0-0 : ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుమిల్లు పర్ ఇంగ్లీషు కాంది 500 పౌనుగంది 190-0-0 వత్తెర : కొప్రా రు 51-0-1. 51-11 4.

బంగారు: వెండి : నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరకు 1-కి (రిలీలరర) 48 8-0 వెల్లాంగాదు తులం 73 4-0. వీనువెండి తులము 100-కి (రెడి) 127 8-0 తులం వెండి 1-కి 1-5-0.

మద్రాసులోహవుమార్కెటు

ఇనుము కమ్మిచీలలు 1" పౌను 1 కి 0-6-0 2" నుండి 3" 0-5-6 3½ నుండి 6" 0-5-0 ఇనుముకొయ్య మరచీలలు పిరింగు 1 కి 0-14-0 నుండి రూ 1. గొట్టంనూనెల పంపులు 1¼" 1½" రూ 8 నుండి 12-0-0 కుళాయిలు తడిమూతలు ½" రూ 2. ¾" రూ 2-8-0 యం. యస్. పక్కు పదరపు పట్టెలు హండ్రెడ్‌వెయిట్ 1 కి రూ 17-8-0 యం. యస్. ఆర్మీల్ పట్టెలు హండ్రెడ్‌వెయిట్ 1 కి రూ 17-8-0 యం. యస్. రౌండు రేకులు హండ్రెడ్‌వెయిట్ 1 కి ¼" రూ 22-8-0 ½" రూ 20 ¾" పైగా రూ 17-8-0 గాల్వనైజ్డు రేకులు 26 వి. డబ్ల్యు జి. (హండ్రెడ్‌వెయిట్ 1 కి) రూ 24-8-0 24 వి. డబ్ల్యు. జి రూ 23-8-0 22 వి. డబ్ల్యు. జి. రూ 23-8 0 మిలమురిగెలు 16 వి డబ్ల్యు. జి. (పౌను 1-కి) రూ 6 6 8 వి. డబ్ల్యు. జి. 0 5-6 యం. యస్. అల్ల గడియలు మరలు పౌ 1 కి ¾" రూ 1 ½" పైగా 0-6-0 నుండి 0-12-0 ఉత్తరి గుండ్రనిరట్టీలు పౌను 1 కి ¼" నుండి ½" రూ 2-8-0 ½" పైగా రూ 2-8-0 రాగి గుండ్రనిరట్టీలు పౌను 1-కి ¼" నుండి ½" రూ 2½" పైగా రూ 2-0-0.

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, సెప్టెంబరు 17:

న్యూయార్కు దూది: అక్టోబరు 22.90/22.90 దినందు 22.94 / 22.95 జనవరి 22 83 / 22.83 మార్చి 22.91 / 22.91 మే 22 87/ 22 87 జూలై 22.63 22.63 అక్టోబరు 21.73/ 21.74 దినందు 21 73 / 21.73.

జనవరి	—
మిడ్లింగ్ హోజరు	23.35
అక్టోబరు (గరిష్టధర)	22.91
(కనిష్టధర)	22 83

అక్టోబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెం	22 84
నేటి ముగింపు వెం	22 90

రచన, సెప్టెంబరు 1946 లో
100 గ్లు మాత్రలు దొరకునవి.
వరుసగా: నాలుగు లక్షణాలు
1. తెలుగు ప్రశ్నోత్తరములు రు 0-8-0
2. నాలుగవది (3 వ భాగము) రు 1-0-0
(వ్యాకరణము - వ్యాసరచనము)
ఖరీదు అర్థణా తగ్గినదనుట - మీదట
పెద్ద ప్రచురణ సంవత్సరం కొత్త గ్రాంథికం
కావలెను -జూల భారతి ఆఫీసు.
పామర్రు (గ్రామం).(Via) మచిలీపట్నం MSM.Rw.

దేవాసంతతి
చుండ్రు, కొరుకు, జిడ్డంటు, మూత్రంలోని రక్తము పడుట, తెలుపు, యెరుపు, పసిమి రుగరోగములు హరించును. 20 మాత్రలు సీసా 1-కి రు 2/-
యన్. వి. శాస్త్రి అండు కో,
సుప్పరం, పెరిదేపిపోస్టు (నగరం) బెంగోలు.

జ్యోతి కర్పూరం
పూజకు అరకిలో
శ్రేష్ఠమైనది
JOTHI CAMPHOR Co.
160 BALEPET BANGALORE CITY

ఉచితము! ఉచితము!!
6 గుళ్ల పిస్తోలు
వైపెట్టు అవసరం లేదు.
గ్రామాలలోను, పట్టణాలలోను కొంగలను ఏయు పెట్టుటకు, ఆదర్శమయములోను ప్రతి కర్మము. ప్రత్యేక పద్ధతి కర్మలు, మరి నమూనా. నిజమైన కిలబ్బుగుండు పొందుట. సైజు 7½" × 4 ధరలు రు 8/- ఒక నిజమైన గుళ్లు (జలారం పిస్టల్) పుచ్చుకుంటే. అదనంగా బరువు రు 2/- లు. స్పెషల్ కూడా -స్పిగ్రేడ్ రు 10/-లు. ఒక బుక్కి కిలాన్ఫగు కూడా: పుస్తకం జాబులు యిచ్చిన చోటులోనే.
Imperial Chamber of Science,
P. A. P. B. Lahore. B (2-24)

అద్భుతమైన ఔషధములు
అన్నిసైగలను అద్భుతముగతగ్గించును
(అన్నిమందులషాపులలో)
ఆదేశరవాలూ రిజిస్టరింగ్

Be Young in 7 Days
ఏడురోజులలో ఆశ్చర్యకరంగా నవయౌవనం ప్రాప్తిస్తుంది. అయితే యీ ఏడు రోజులలోను అతిజాగ్రత్తగా నిగ్రహంతో వుండవలాసే, మంచులోని మెరుగు వ్యర్థం కావుతుంది. మొదటిరోజునే మీకు అద్భుతఫలితం కనిపిస్తుంది. మీరు దాన్ని భద్రపరుచుకుంటే, కొన్ని సంవత్సరాలవరకు యౌవనోత్సాహాలలో ఏ లోపమూ కలగదు. ఇది రెండు మందులు. వీటికి "రిజువైన్" అని పేరు. మొదటి మోతాదే అద్భుతంగా పనిచేసి, సంపూర్ణమైన మార్పులు కనుగొన్నదా అనిపిస్తుంది.
మొదటిరోజునుంచే, యీ ఔషధగుణం ఆశ్చర్యకరంగా పొంగుతూ, ప్రేరణ, స్వచ్ఛమైన రక్తం శరీరమంతటా ప్రవహించి, నూతనోత్సాహం, బలం కలుగుతవి. ఈ ఔషధం ఆరోగ్యవంతులుసేవిస్తే, చిరకాలం తమయౌవనం నిలుపుకోగలుగుతారు
పూర్తికోర్సుకు మందు వెల రు. 5. పోస్టేజి 11 అణాలు అవసరం.
ఈమందు ఆత్మనిగ్రహం సంపూర్ణంగా పాలిస్తామని వాగ్దానం చేసినవారికే పంపబడుతుంది. వివరములకు,
AKSIRI DAWAKHANA, (A. M.)
Kalan Mahal P. B. 41, DELHI.

ఒకదినమునకు రూ 34,00,000
ఋణముగా నివ్వబడుచున్నది
నూటికి 3 వంతుల వడ్డీనిచ్చే మొదటి విక్టరీ ఋణము విషయములో 11 నెలలకంటె తక్కువ కాలపరిమితిలోనే 112 కోట్లరూపాయలకు మించిన ధనము ఋణముగా యివ్వబడినది. ఇది 1946వ సం॥ ఫిబ్రవరిలో తిరిగి తీసికొనబడినది.
నూటికి 3 చొ॥న వడ్డీనిచ్చే (1959-61) రెండవ విక్టరీ ఋణము లాభకరమైన షరతులమీద ఇండియాదేశమునకు డబ్బును అప్పుగానిచ్చు మరి యొక అవకాశమును మీకు ఇచ్చుచున్నది. మీరు మీ దేశమునకు సేవ చేయుచున్నారు, ధరలను తగ్గించుటకు సహాయపడుచున్నారు. నూటికి సంవత్సరము 15 3 వంతుల చొప్పున యీయబడు లాభములో ఆదాయపు పన్నును త్రోసివేసి మిగిలిన మొత్తమును సంవత్సరములో రెండుసార్లు మీ సైవిలాసమునకు పంపబడును.
ఎ